RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :165 ఆదివారం , అక్టోబర్ 05, 2025, పేజీలు -20 వెల :5/-



## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్...

**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం -మిగతా2లో

## ఓట్ చోరీ గురించి ప్రజలకు వివరించాలి



**(తెలంగాణపత్రికప్రతినిధి)** దేశంలో పెద్ద ఎత్తున ఓట్ చోరీ జరిగిందని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో మహేశ్‌కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. టిపిసిసిలోని ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ బిజెపికి అనుబంధ సంఘంగా పని చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ అన్ని ఆధారాలతో ఓట్ చోరీలను బయటపెట్టారని పేర్కొన్నారు. ఆధారాలు చూపించినా ఇసి నుంచి ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు -మిగతా2లో



### అధికారుల దురాశ..
## పల్టీ కొట్టిన క్రేన్

**(తెలంగాణపత్రికప్రతినిధి):** దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. శనివారం ఉదయం విగ్రహం నిమజ్జనం చేస్తుండగా క్రేన్ పల్టీ కొట్టింది. విగ్రహాల నిమజ్జన క్రేన్లలో జీహెచ్ఎంసీ అధికారులు కాసుల కక్కుర్తి పడినట్లు తెలుస్తోంది ►►2లో

### తెలంగాణలో నాలుగు రోజులు
## మోస్తరు వర్షాలు




**(తెలంగాణపత్రికప్రతినిధి):**

తెలంగాణలో రాబోయే 4 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఆర్టీసీ ప్రయాణికులకు షాక్..
### జంట నగరాల్లో ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు

**(తెలంగాణపత్రికప్రతినిధి):** టీజీఎస్‌ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు పేర్కొంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీల పెంచుతున్నట్లు చెప్పింది. మొదటి మూడు స్టేజిలకు రూ. 5, 4వ స్టేజి నుంచి రూ. 10 అదనపు ఛార్జీల -మిగతా2లో




### టీజీఎస్ ఆర్టీసీకి రూ. 110 కోట్ల ఆదాయం

**(తెలంగాణపత్రికప్రతినిధి):** దసరా పండుగ సందర్భంగా రూ. 110 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీజీఎస్ ఆర్టీసీ వెల్లడించింది. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా తొలుత 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని -మిగతా2లో

## బస్తీ దవాఖానాలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్‌దే



**(తెలంగాణపత్రికప్రతినిధి):** బస్తీ దవాఖానాలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్‌దేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఏ హరీశ్‌రావు ఆరోపించారు. ఎల్‌బినగర్ నియోజకవర్గం, కొత్తపేటలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖానాలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్‌దేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్‌ఏ హరీశ్‌రావు ఆరోపించారు. ఎల్‌బినగర్ నియోజకవర్గం, కొత్తపేటలో నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆసుపత్రిని పార్టీ ఎంఎల్‌ఏలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ తప్పుడు -మిగతా2లో

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో
## కాంగ్రెస్ గెలవడం ఖాయం



**(తెలంగాణపత్రికప్రతినిధి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం ఖాయమని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటి ంచారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల మాదిరిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అధికార కాంగ్రెస్‌ని గెలిపి ంచాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్యానించారు -2లో

### స్థానిక సంస్థల ఎన్నికల్లో
## కాంగ్రెస్ జెండా ఎగరాలి



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురేయడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురేయడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి►2లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఫోకస్..
### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..




**(తెలంగాణపత్రికప్రతినిధి):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. -మిగతా2లో

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు: అమిత్ షా



**(తెలంగాణపత్రికప్రతినిధి):** నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా శనివారం స్పష్టం చేశారు. ముందు వారు బేషరతుగా ఆయుధాలు వదిలిపెట్టాలి. ప్రభుత్వం ప్రకటించిన లాభసాటి నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా శనివారం స్పష్టం చేశారు. ముందు వారు బేషరతుగా ఆయుధాలు వదిలిపెట్టాలి. -మిగతా2లో

## H-1B visa ఫీజు పెంపు...
### ట్రంప్ సర్కార్‌పై అమెరికా కోర్టులో దావా




**(తెలంగాణపత్రికప్రతినిధి):** అమెరికాలో హెచ్-1బీ వీసాలపై ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కఠిన నిబంధనలపై పలు కార్మిక సంఘాలు, విద్యావేత్తలు, మత సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. కొత్తగా హెచ్-1బీ వీసా కోసం దరఖాస్తు చేసేవారిపై లక్ష డాలర్ల (సుమారు రూ. 83 లక్షలు) భారీ ఫీజు విధించడాన్ని సవాలు చేస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ కాలిఫోర్నియాలోని నార్తర్న్ డిస్ట్రిక్ట్ -మిగతా2లో




## పార్టీ ఫిరాయింపు కేసు..
## ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్..

**(తెలంగాణపత్రికప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరఫున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ -మిగతా2లో

### కోచింగ్ సెంటర్‌లో పేలుడు..
## ఇద్దరు మృతి



**(తెలంగాణపత్రికప్రతినిధి):**

ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్‌లో శనివారం నాడు మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఒక కోచింగ్ సెంటర్ లో జరిగిన పేలుడులో ఇద్దరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. మూడు అగ్నిమాపక శకటాలు, అంబులెన్స్ హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను లోహియా జిల్లా ఆసుపత్రికి తరలించారు.
ప్రాథమిక సమాచారం ప్రకారం..'ది సన్ క్లాసెస్ లైబ్రరీ' కోచింగ్ సెంటర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పేలుడు సంభవించింది. పేలుడులో పలువురు పిల్లలు గాయపడ్డారు. ఐదుగురు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా వారిలో ఒకరి పరిస్థితి -మిగతా2లో



## త్వరలో'స్థానిక'ఎన్నికలు ఈసీ కీలక నిర్ణయం

**(తెలంగాణపత్రికప్రతినిధి):**

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలను నిర్వహించనున్నారు. తొలి 2 దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా 3 దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎన్నికల దృష్ట్యా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ప్రజలు ఎన్నికల సమాచారం, ఫిర్యాదులు, సంబంధిత అంశాలపై వివరాల కోసం 9240021456 నెంబర్‌ను సంప్రదించాలని ఈసీ అధికారులు వెల్లడించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజస్
GENERAL NEWS

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్...

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు.రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం తెలంగాణ సర్కార్ కు షాక్ అనే చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోందో.. అనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## ఓట్ చోరీ గురించి ప్రజలకు వివరించాలి

**-మొదటిపేజీ తరువాయి:** రాష్ట్రంలో సంతకాల సేకరణ కార్యక్రమం ఆలస్యమైందని మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా సంతకాల సేకరణ ప్రారంభించలేదని అన్నారు. ఇప్పటి నుంచి ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టాలని నేతలను ఆదేశించారు. గ్రామంలో కనీసం వంద మందితో సంతకాలు చేయించాలని తెలిపారు. బిజెపి ఓట్ చోరీ ఎలా చేసిందో ప్రజలకు వివరించాని అన్నారు. ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులు ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టాలని పేర్కొన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజులు మోస్తరు వర్షాలు

**-మొదటిపేజీ తరువాయి:** ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, జనగాం, సిద్దిపేట్, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, , మెదక్, కామారెడ్డి, జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడనున్నాయని తెలిపింది. ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఫోకస్.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..

**-మొదటిపేజీ తరువాయి:** అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం త్రి మెన్ కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి.

## రోడ్డు ప్రమాదంలో తల్లీకూతురు దుర్మరణం

- -వరికోత యంత్రం విడిభాగంతో వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టిన డీసీఎం
- సీతాఫలం కొనుగోలు చేస్తున్న తల్లికూతురు దుర్మరణం
- తండ్రి, కూతురికి తీవ్ర గాయాలు..
- ఘటన స్థలాన్ని సందర్శించిన ఏసీపీ రవీందర్ రెడ్డి



(తెలంగాణపత్రికప్రతినిధి):

మద్యం మత్తులో డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల ప్రమాదం చోటు చేసుకుని తల్లికూతురు దుర్మరణం చెందారు. తండ్రి కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని దేవక్కపల్లి శివారులోని రాజీవ్ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా బొమ్మకల్ గ్రామానికి చెందిన రామోజు శ్రీమన్ తన అత్తవారి గ్రామం కొహెడ మండలం వింజపల్లి. దసర పండుగకు పుట్టింటికి వచ్చిన భార్య వీణారాణి, కూతుర్లు మనస్విని, యసస్వినితో కలిసి శ్రీమన్ తమ స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. దేవక్కపల్లి గ్రామ శివారులో రాజీవ్ రహదారి ప్రక్కన విక్రయిస్తున్న సీతాఫలాలను కొనుగోలు చేయడానికి ద్విచక్ర వాహనం నిలిపారు. కరీంనగర్ వైపు వరికోత యంత్రం విడిభాగంతో వెళ్తున్న ట్రాక్టరును డీసీఎం వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో వరికోత యంత్రం విడిభాగం సీతాఫలాలు కొనుగోలు చేస్తున్న వారికి తగలడంతో తల్లికూతురు వీణారాణి(39), మనస్విని అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి కూతురు శ్రీమన్, యసస్విని తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు టోల్ గేట్ అంబులెన్స్ యందు గాయడడిన వారిని కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సౌజన్య తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై వివరాలు నమోదు చేశారు. మృతురాలు అన్న తూమోజు జగదీశ్వర చారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ సౌజన్య తెలిపారు. డీసీఎం డ్రైవర్ వల్లే ప్రమాదం:ఏసీపీ రవీందర్ రెడ్డి దేవక్కపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై చోటుచేసుకున్న ప్రమాద ఘటన స్థలాన్ని ఏసీపీ రవీందర్ రెడ్డి ట్రాఫిక్ ఏసీపీ సుమన్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. డీసీఎం వాహన డ్రైవర్ అయూబ్ ఖాన్ మద్యం మత్తులో ఉండి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని ఏసీపీ రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాదంపై చట్టపరమైన చర్యలు చేపడుతామని ఏసీపీ తెలిపారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు షాక్

**-మొదటిపేజీ తరువాయి:**టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు పేర్కొంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్ ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీల పెంచుతున్నట్లు చెప్పింది. మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీల వసూలు చేయనున్నట్లు సమాచారం. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేయనుంది. అయితే.. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. తాజాగా ఛార్జీల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ స్పందించింది. ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నామని తేల్చి చెప్పింది. సిటీ బస్సుల్లో మెరుగైన వసతులు కల్పించాలంటే ఛార్జీలు పెంచక తప్పట్లేదు అని వివరించింది. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. సిటీ బస్సుల్లో పెరిగిన ఛార్జీలపై నగరవాసులు సహకరించాలని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది.

## టీజీఎస్ ఆర్టీసీకి రూ. 110 కోట్ల ఆదాయం

**-మొదటిపేజీ తరువాయి:** దసరా పండుగ సందర్భంగా రూ. 110 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీజీఎస్ ఆర్టీసీ వెల్లడించింది. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా తొలుత 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించినప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రయాణికులు లేకపోవడంతో 5,300 బస్సులను మాత్రమే తిప్పినట్లు అధికారులు తెలిపారు.దపండుగ సందర్భంగా నడిపిన ప్రత్యేక బస్సులకు ఈసారి 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేశారు. గత ఏడాది ఇదే పండుగ సమయంలో 6,300 ప్రత్యేక బస్సులు నడపగా, రూ. 114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, ప్రయాణికులు కొందరు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. ఈ నెల 5, 6 తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని సంస్థ నిర్ణయించింది.

# అధికారుల దురాశ.. పల్టీ కొట్టిన క్రేన్

**-మొదటిపేజీ తరువాయి:** దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. శనివారం ఉదయం విగ్రహం నిమజ్జనం చేస్తుండగా క్రేన్ పల్టీ కొట్టింది. విగ్రహాల నిమజ్జన క్రేన్లలో జీహెచ్ఎంసీ అధికారులు కాసుల కక్కుర్తి పడినట్లు తెలుస్తోంది. కమిషన్ల కోసం అధికారుల దురాశతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. అనుభవం లేని సర్వీస్‌కు టెండర్ అప్పగించడంతో సరూర్‌నగర్ చెరువు వద్ద క్రేన్ పల్టీ కొట్టింది. గత వినాయక నిమజ్జనంలో కూడా ఇదే కంపెనీకి చెందిన క్రేన్‌కు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అయితే క్రేన్ చెరువులో పడటంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు వైపు పడితే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉండేది. అనుభవం లేని మెయింటెనెన్స్ కూడా లేని సిటీ క్రేన్ సర్వీసెస్‌కు జీహెచ్ఎంసీ లోకల్ అధికారులు కాంట్రాక్ట్ అప్పగించారు. 43 శాతం లెస్ అమౌంటు టెండర్ కేటాయించారు అధికారులు. ఒకే కంపెనీకి వివిధ చోట్ల కాంట్రాక్టులు అప్పగించారు. ట్యాంక్ బండ్‌పై కూడా ఇదే కంపెనీకి అధికారులు కాంట్రాక్ట్ అప్పగించారు. క్రేన్ నడిపే డ్రైవర్లు అనుభవం ఉన్నవారికి మాత్రమే క్రేన్ అప్పగించాలని.. అడిషనల్‌గా మరో డ్రైవర్ కూడా ఉండాలని నిబంధనలు ఉన్నాయి. అయితే ఈ నిబంధనలు తుంగలతో తొక్కారు అధికారులు. అయితే ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకోవటంతో డ్రైవర్ తప్పిదమా.. క్రేన్ తప్పిదమా అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## బస్తీ దవాఖానాలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్‌దే: హరీశ్‌రావు

**-మొదటిపేజీ తరువాయి:** కాంగ్రెస్ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడిచినా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన టిమ్స్ ఆసుపత్రుల పనులు పూర్తి చేయడం లేదని విమర్శించారు. కెసిఆర్ ప్రారంభించిన బస్తీ దవాఖానాలు మూతపడాలన్నేదే రేవంత్ లక్షమని విమర్శించారు. రాజకీయాల కోసం ఆసుపత్రుల నిర్మాణం ఆపొద్దని హితవు పలికారు. వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధాప్రతిపదికన పూర్తి చేయాలని. లేకుంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పుణ్యమా అని ఆసుపత్రులలో ఉద్యోగులకు గత ఆరు నెలలు నుంచి జీతాలు లేవని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్, కుత్బుల్లాపూర్, సంగారెడ్డి ఎంఎల్ఏలు కాలేరు వెంకటేష్‌గౌడ్, వివేకానందగౌడ్, చింతా ప్రభాక, ఎల్‌బినగర్ నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం ఖాయం: మంత్రి ప్రభాకర్

**-మొదటిపేజీ తరువాయి:** శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఎర్రగడ్డ డివిజన్‌లో రూ.2.16 లక్షలతో సీసీ రోడ్లకు, కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన చేశామని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. రూ.54 లక్షలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. దీని పక్కన ఉన్న స్థలంలో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రేపటి నుంచి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. వాకింగ్ ట్రాక్, పిల్లల గేమ్స్ ఆడుకోవడానికి, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్.హైదరాబాద్‌లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని గుర్తుచేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్లు అడగాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మాత్రమే ప్రజలు పట్టం కడతారని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్‌ని అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్నారని నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి: మంత్రి శ్రీధర్ బాబు

**-మొదటిపేజీ తరువాయి:** చూసుకోవాలని ఆదేశించారు. శనివారం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై వారికి మంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రతి నియోజక వర్గంలో పార్టీ బలం, బలహీనతలు, గత ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, గత ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించిన తర్వాతే అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. అభ్యర్థుల ఎంపికపై ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని, అయితే తుది నిర్ణయం మాత్రం పార్టీ అధిష్టానం తీసుకుంటుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రంగారెడ్డి డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహా రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి( ఇబ్రహీంపట్నం), టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి), కసిరెడ్డి నారాయణ రెడి (కల్వకుర్తి), కె.శంకరయ్య(షాద్ నగర్), బి. మనోహర్ రెడ్డి(తాండూరు), కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌లు కేఎల్ఆర్(మహేశ్వరం), భీం భరత్( చేవెళ్ల) తదితరులు పాల్గొన్నారు.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు: అమిత్ షా

**-మొదటిపేజీ తరువాయి:** ప్రభుత్వం ప్రకటించిన లాభసాటి లొంగుబాటు, పునరావాస విధానాన్ని ఆమోదించాలని తెలిపారు. చత్తీస్‌గఢ్‌లోని జగదల్పూరులో బస్తర్ దషేరా లోకోత్సవ్, స్వదేశీ మేళాలో అమిత్ షా మాట్లాడారు. దేశంలో 2026 మార్చి 31 నక్సలిజం అంతానికి తుదిగడువుగా ఖరారు చేసుకున్నామని, దీనిపై వెనుకడుగులేదని, రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మనమంతా నక్సలిజానికి తుది వీడ్కోలు చెప్పబోతున్నామని ప్రకటించారు. ఆదివాసి సోదరీ సోదరులు అంతా కూడా అడవిబాట పట్టిన యువత ఆయుధాలు వీడి, జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపు నివ్వాల్సి ఉంది. వారు హింసామార్గం వైదొలగాలి, ప్రధాన స్రవంతిలోకి రావడం ద్వారా బస్తర్ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తాను కూడా ఈ సందర్భంగా పిలుపు ఇస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఉత్పత్తులు ఈ ప్రాంతంలో శాంతి సామరస్యాలు విచ్ఛిన్నం చేయాలని నక్సల్స్ యత్నిస్తే వారికి సిఆర్‌పిఎఫ్, స్థానిక పోలీసు బలగాలు తగు విధమైన జవాబు ఇస్తాయని చెప్పారు. అంతకు ముందు అమిత్ షా ఇక్కడి ప్రఖ్యాత మా దంతేశ్వరీ ఆలయాన్ని సందర్శించుకున్నారు. బస్తర్ ప్రాంతాన్ని ఎర్ర ఉగ్రవాదం నుంచి విముక్తం చేసే శక్తిని మన భద్రతాబలగాలకు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు అమిత్ షా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మరోసారి 2026 మార్చి గడువును ప్రస్తావించారు. నక్సల్స్‌తో చర్చలు జరిపితే మంచిదని కొన్ని వర్గాలు చెపుతున్నాయి. ఎటువంటి సవాళ్లకు తలొగ్గకుండా బస్తర్ ప్రజా సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉంది.ఈ దశలో తమకు నక్సల్స్‌తో సంప్రదింపులు అవసరం లేదని షా తెలిపారు. చర్చల అవసరం ప్రభుత్వానికి లేదు. తాము ఎంచుకునే అవసరం కేవలం ఈ ప్రాంతం ఇతర ప్రాంతాలతో సమానంగా ముందుకు వెళ్లడమే అన్నారు. ఈ ప్రాంతంలో నక్సల్స్ ఏరివేత ముమ్మరం అయ్యి, వారు చక్రబంధంలో చిక్కినందునే చర్చల ప్రసక్తి వస్తున్నదనే అనుమానాలను అమిత్ షా వ్యక్తం చేశారు.

## H-1B visa ఫీజు పెంపు... ట్రంప్ సర్కార్‌పై అమెరికా కోర్టులో దావా

**-మొదటిపేజీ తరువాయి:** అమెరికాలో హెచ్-1బీ వీసాలపై ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కఠిన నిబంధనలపై పలు కార్మిక సంఘాలు, విద్యావేత్తలు, మత సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. కొత్తగా హెచ్-1బీ వీసా కోసం దరఖాస్తు చేసేవారిపై లక్ష డాలర్ల (సుమారు రూ. 83 లక్షలు) భారీ ఫీజు విధించడాన్ని సవాలు చేస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ కాలిఫోర్నియాలోని నార్తర్న్ డిస్ట్రిక్ట్ కోర్టులో దావా వేశాయి. ఈ వ్యాజ్యంలో సెప్టెంబర్ 19న ట్రంప్ జారీ చేసిన ప్రకటనలో అనేక తప్పులు ఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు హెచ్-1బీ వీసా కార్యక్రమం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ అధికారికంగా ఆమోదించిన వీసా పథకాన్ని దెబ్బతీసేలా, ఎలాంటి చట్టబద్ధత లేకుండా అధ్యక్షుడు ఏకపక్షంగా ఇంత భారీ ఫీజును విధించడం అన్యాయమని ఫిర్యాదులో వివరించారు. ఈ లక్ష డాలర్ల ఫీజు కేవలం కొత్త వీసాలకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే వీసా ఉన్నవారికి లేదా పునరుద్ధరణ చేసుకునేవారికి వర్తించదని వైట్ హౌస్ స్పష్టత ఇచ్చింది. 2024లో జారీ అయిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే పొందడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజా నిబంధనలు భారతీయ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

## పార్టీ ఫిరాయింపు కేసు.. ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్..

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ (శనివారం) చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరపున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు. ఇవాళ ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈనెల 1వ తేదీన జగరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు నేడు విచారణకు హాజరయ్యారు. బీఆర్ఎస్‌లో గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యలో సుప్రీకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. ఈ మేరకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు.అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదంటూ వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు వారు పార్టీ మారని వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు విచారణకు హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యేల విచారణలు ముగిసిన అనంతరం స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అనేది చర్చనీయాంశంగా మారింది.

# దీక్ష భూమికి తరలిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు





వాంకిడి, అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక):-

69వ దమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని పురస్కరించుకుని వాంకిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నాగపూర్ లోని దీక్షభూమి ని సందర్శించారు. 1956 అక్టోబర్ 14 విజయదశమి నాడు బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధ మతంలోకి ధర్మాంతరణ చేసిన స్మారక స్థలమిది. ప్రతి సంవత్సరం మహారాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. సభ్యులు బౌద్ధ ధర్మం పై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నమని వారు తెలిపారు. మరియు అంబేద్కర్ చూపిన మార్గం లో నడిచేందుకు వారు సంకల్పించారు. సమాజంలో సమానత్వం, న్యాయం పై ప్రజలకు చైతన్యం కలిగించేలా లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ సందర్శన తో తమలో కొత్త ఉత్సాహం, అనుభవాన్ని పొందమని తద్వారా మండలంలో బౌద్ధ తత్వాన్ని విస్తృతంగా ప్రాచుర్యం పరచాలని వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో దుర్గం యశ్వంత్ రావు ,ఉప్రె వినేష్, దుర్గం శ్రీనవాస్,కిరణ్ ఖోబ్రగడె విలాస్ ,మహుల్కర్ అరుణ్, ఉప్రె ఇంద్రజిత్, జాడి సంజీవ్, ప్రశాంత్ ఉన్నారు.

# సమగ్రత కుటుంబ సర్వే డేటా ఆపరేటర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**- ఎన్‌హెచ్ఆర్‌సి అదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ డిమాండ్**



తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 04:-

సమగ్రత కుటుంబ సర్వే సందర్భంగా నిరుద్యోగ యువతను ప్రైవేట్ డేటా ఆపరేటర్లుగా నియమించి, ఒక్కో అప్లికేషన్‌కు 30-35 చెల్లిస్తామని అధికారుల ద్వారా హామీ ఇవ్వబడింది. ఆ హామీపై నమ్మకం ఉంచి, ఆపరేటర్లు తమ వ్యక్తిగత పనులను పక్కన పెట్టి, అనేక రోజుల పాటు కష్టపడి సర్వే డేటా ఎంట్రీ పనులను పూర్తి చేశారు. అయితే, సర్వే ముగిసి దాదాపు పది నెలలు గడిచినా ఇప్పటి వరకు ఆపరేటర్లకు ఒక్క రూపాయి వేతనం కూడా అందలేదు. ఇది నిరుద్యోగ యువతతో మోసం చేసినట్టే. ఆపరేటర్లు పలుమార్లు జిల్లా కలెక్టర్ కి, స్థానిక ఎంపీడీవోకి వినతిపత్రాలు సమర్పించిన ప్పటికీ, "వస్తాయి వస్తాయి" అనే మాటలతో కాలం గడిపేస్తున్నారు. కానీ నిధుల విడుదలపై ఎటువంటి చర్యలు కనిపించడం లేదు. ప్రభుత్వం అవసరమైన సమయంలో యువత నిబద్ధతతో పని చేసి సర్వేను విజయవంతంగా పూర్తి చేసింది. ఇప్పుడు వారికి వేతనాలు ఇవ్వకపోవడం న్యాయవిరుద్ధం మరియు నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడటమే.

**మా డిమాండ్లు:**

సమగ్రత కుటుంబ సర్వేలో పనిచేసిన ప్రైవేట్ డేటా ఆపరేటర్ల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలి.

పది నెలల ఆలస్యానికి కారణాలను ప్రభుత్వ స్థాయిలో ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలి.

ఇంతకాలం నిలిపివేసినందుకు వడ్డీతో సహా మొత్తాన్ని చెల్లించాలి.

**విన్నప పత్రం సమర్పణ:**

ఈ విన్నప పత్రాన్ని నేరడిగొండ మండల చైర్మన్ నర్సింగ్ దాస్ గారు, డి. కృష్ణ విలేజ్ కమ్యూనిటీ చైర్మన్ గారు, కె. మహేందర్ గారు మరియు సమగ్రత కుటుంబ సర్వేలో పనిచేసిన ప్రైవేట్ డేటా ఆపరేటర్లు అందరూ కలిసి, స్థానిక నేరడిగొండ మండల ఎంపీడీవో శ్రీ శేఖర్ గారికి అధికారికంగా సమర్పించారు.

**హెచ్చరిక:**

మా విన్నపాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, మేము జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి కార్యక్రమం నిర్వహించడమే కాకుండా, రాష్ట్ర స్థాయిలో కూడా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవగాహన ప్రజలకు తప్పనిసరి

**- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి సంప్రదించండి.**
**- సైబర్ మోసాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది.**
**- గతవారం 15 ఫిర్యాదుల స్వీకరణ.**
**- ప్రస్తుతం సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ మార్కెటింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ చలామణి**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**



అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక):

సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తలతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ గతవారం జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి 15 ఫిర్యాదులు అందాయని అందు లో ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఆఫర్ల పేరుతో తక్కువ రేటుకి దుస్తులు అందజేస్తామని మోసం జరుగుతుందని వాటిపట్ల అప్రమత్తులతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలు జరిగిన ఎడల వెంటనే 1930 కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం జిల్లా సైబర్ క్రైమ్ బృందం చే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగు తుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్స్ ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు.

**జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.**

తలమడుగు మండలంలోని ఒక వ్యక్తి కి పాత రూ 5 నోటు కు, ఐదు పైసల నాణానికి, 99 లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికి, నిందితుడు ఏర్పోర్ట్ నందు డబ్బుతో ఇరుక్కున్నానని వారికి ఫైన్ డబ్బులు కడితే నీకు డబ్బులు వస్తాయని చెప్పి బాధ్యతని వద్దనుండి దాదాపు 8 వేల రూపాయలను మోసం చేసి దోచుకోవడం జరిగింది. సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ నందు దసరా పండుగ ఆఫర్ అంటూ తక్కువ రేటుకే ఎక్కువ దుస్తులు వచ్చేలా ఎక్కువ రేటు గల దుస్తులను చూపించి, మావల మండలానికి చెందిన బాధితురాలి వద్ద నుండి 6200 రూపాయలను తిరస్కరించడం జరిగింది. ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తక్కువ వడ్డీ రేటుకి లోన్ ఇస్తామంటూ బాధితుని మోసం చేయగా బాధితుడు విడుదలవారీగా సైబర్ నేరగాళ్లకు దాదాపు 14,000 రూపాయలను చెల్లించడం జరిగింది. మోసపోవడం జరిగిందని ఫిర్యాదు. ఇచ్చోడా మండల కేంద్రం నుండి ట్రాన్స్పోర్ట్ కావాలని ఆన్లైన్ నందు వెతకగా నకిలీ కస్టమర్ కేర్ వ్యక్తులు బాధితున్ని సంప్రదించి బాధితున్ని వద్దనుండి 26వేల రూపాయలను తస్కరించడం జరిగింది. అదిలాబాద్ రూరల్ మండలానికి చెందిన ఒక వ్యక్తికి కేరళ లాటరీ 5 లక్షల రూపాయలు వచ్చిందంటూ లాటరీ కి డబ్బులు ఇవ్వాలంటే ప్రాసెసింగ్ ఫీస్ చెల్లించాలి అంటూ బాధితుని వద్ద నుండి దాదాపు 23,500 రూపాయలను తస్కరించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో చాలా రకాలైనటువంటి నేరాలు, సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్నాయి వాటి వల్ల ప్రజలు మోసం పోతున్నారనే విషయాన్ని గ్రహించాలని, ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన వాటిని మాత్రమే నమ్మే విధంగా ఉండాలని సూచించారు.

# సంగారెడ్డిలో మళ్లీ మొదలైన వర్షం, జనజీవనం స్తంభించింది

సంగారెడ్డి అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి పట్టణంలో మళ్లీ వర్షం మొదలైంది మబ్బులు కుమ్ముకున్న వాతావరణం లో ఒకవైపు ఎండ కొడుతుండగా, మరోవైపు వర్షం ఆకస్మికంగా వర్షం పడటంతో ప్రజలు ఇబ్బందికరంగా జనజీవనం స్తంభించింది. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. వర్షము ఎప్పుడు తగ్గుతుందని అందరూ ఎదురుచూస్తున్నారు వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే రోజుల్లో కూడా ఇది విధమైన వాతావరణం కొనసాగే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు భయాందోళనల్లో ఉన్నారు. జిల్లాలో గ్రామాలలో ఇదే వర్షం పడితే పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం తప్పకుండా ఇవ్వవలసిందే అని ప్రజలు భీమ వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటలన్నీ నష్టాల్లో ఉంటే ఈ యొక్క వర్షాకాలం అనేది ఎప్పుడూ పడుతుందో తెలియక ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు. దసరా పండగని రెండు రోజులు సెలవు ఇచ్చిన తదుపరి రోజుల్లో వర్షం మళ్ళీ సులువైంది కాబట్టి జనజీవనం స్తంభించిన వర్షం మాత్రం ఆగడం లేదు. ప్రజల్లో భయంతోనో ఉన్నటువంటి ఈ వర్షాకాలం అసలు ఎండాకాలమా చలి కాలమా అనేది తెలియకుండా వర్షాలు పడడం అనేది విడ్డూరమని పలు గ్రామాల ప్రజలు కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## అకడమిక్ రంగంలో ప్రథమ స్థానం సాధించిన త్రివేణి ముత్తంగి విద్యార్థిని మనస్విని



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ నిర్వహించిన టాలెంట్ టెస్టులో త్రివేణి ముత్తంగి విద్యార్థిని మనస్విని అత్యున్నత గౌరవాన్ని, ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని అద్భుతంగా రాణించింది. L.B. స్టేడియం లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అద్భుత విజయాన్ని ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాతా గుప్తా చేతుల మీదుగా మనస్విని కి 5,000 ఫస్ట్ ప్రైజ్ బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సీఆర్‌ఓ సాయి నరసింహారావు, సీఎస్‌ఓ సుబ్బారావు, ప్రిన్సిపాల్ మాలిని దేవి, అకాడమిక్ హెడ్ గోవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నాయిని నివాళి





తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 4

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి ఈ రోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన నాయిని రాజేందర్ రెడ్డి. అనుభవాన్ని, ఆప్యాయతను పంచుకున్న ఆ మహనీయుడి లేని లోటు తీరనిది, వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## పెండింగ్ చలాన్ల పై కాజీపేట పోలీసుల ప్రత్యేక డ్రైవ్



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 4

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల నుంచి పెండింగ్ చలాన్లు వసూలు చేసేందుకు కాజీపేట పోలీసులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. బంధం చెరువు క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను నిలిపి, వాటిపై ఉన్న చలాన్లను ఆన్లైన్ ద్వారా వసూలు చేశారు. పెండింగ్ జరిమానాలను సకాలంలో చెల్లించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఎస్ఐ లవణ్ కుమార్ వాహనదారులకు సూచించారు.

## అక్టోబర్ 8 నుంచి KU ఐదేళ్ల లా కోర్సు పరీక్షలు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 4




కేయూ పరిధిలో ఐదేళ్ల లా కోర్సు ఐదో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 8 నుంచి నిర్వ హించనున్నట్లు పరీక్షల విభాగం అధికారులు తెలిపారు. 8న మొదటి పేపర్, 10న రెండు, 14న మూడు, 16న నాలుగు, 18న ఐదో పేపర్ పరీక్షలు నిర్వహించనున్నామని వివరించారు.ఆయా తేదీల్లో మధ్యా హ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిం చనున్నట్లు పరీక్షల విభాగం అధికారులు రాజేందర్, ఆసిం ఇక్బాల్ తెలిపారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన బొంగునూరి కిషోర్ రెడ్డి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4:**

దసరా పర్వదిన సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "దసరా నవరాత్రి వేడుకలు శుభం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాలు ఆనందం,ఆరోగ్యం, అభివృద్ధితో నిండిపోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

**- మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్**

**ముధోల్:అక్టోబర్04(తెలంగాణ పత్రిక)**



ఆరుగాలం కష్టించి రైతులు పండించిన పంటలను అమ్ముకునేందుకు సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని ముధోల్ మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోయా క్వింటాల్‌కు ప్రభుత్వం మద్దతు ధర రూ.5300 ప్రకటించిందన్నారు. ప్రైవేటు దళారులకు రూ.4వేలకు రైతులు సోయపంటను విక్రయించి తీవ్రంగా నష్టపోతారన్నారు. కొనుగోలు కేంద్రాన్ని ఆలస్యం చేయకుండా ప్రారంభించాలన్నారు. ఈయేడు కురిసిన భారీ వర్షాలకు సోయపంట పూర్తిగా దెబ్బతిందని, కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే రైతుల పంటలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.

## దసరా పర్వదిన శుభాకాంక్షలు అందుకున్న శంభీపూర్ కృష్ణ



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధి శంభీపూర్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణను నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, మహిళలు దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజల పై ఉండాలని, చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జడ్పీటిసి బరిలో సంపేట రవి గౌడ్.



**కోదాడ : అక్టోబర్ 04 ( తెలంగాణ పత్రిక )**

కోదాడ మండలం జడ్పీటిసి రేసులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సంపేట రవి గౌడ్ బరిలో దిగనున్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులే కాకుండా అన్ని వర్గాల ప్రజల పక్షాన మంచి నాయకుడిగా మరియు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆశీస్సులతో ముందుకు బరిలోకి దిగనన్నట్లు తెలిపారు.

## శ్రీ దుర్గామాత నిమజ్జనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో దసరా ఉత్సవాలు ముగింపు ఘట్టానికి చేరుకున్న సందర్భంగా, శ్రీరామ్ నగర్ బి, చంద్రగిరి నగర్ ప్రాంతాల్లో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలు ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక భక్తులు, కాలనీవాసులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, దేవరాజ్, సురేందర్, జహంగీర్ భాయ్, నరసింహ, మూతి శ్రీనివాస్ యాదవ్, కావలి శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, సంతోష్,సతీష్, నరేందర్ రెడ్డి, నిర్మల్ కుమార్, వినీత్ రెడ్డి, పంచ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 04:**

సిపిఎం సిపిఎం ఏన్కూరు మండల కమిటీ సమావేశం ఇటికాల లెనిన్ అధ్యక్షతన సిపిఎం ఆఫీస్ నందు జరిగింది ఈ సమావేశానికి సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పాల్గొని మాట్లాడారు స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఏన్కూరు మండలంలోని 10 ఎంపీటీసీ ప్రాణాలతోపాటు జడ్పిటిసి స్థానంలో కూడా పోటీ చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.అభ్యర్థులు కూడా ఖరారు అయినట్టు ఆయన ప్రకటన చేశారు. ఈరోజు రాజకీయ పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆయన అన్నారు రాష్ట్రంలో నీతిగా నిజాయితీగా ప్రజల కోసం నికరంగా నిలబడే వ్యక్తులను గెలిపించాలని ఆయన అన్నారు ఈ రాష్ట్రంలో ఒక పార్టీలో గెలిచిన వ్యక్తులు ఒక గంటలోనే డబ్బుకోసం అవినీతికి పాల్పడుతూ మరొక పార్టీలోకి వెళ్తున్నారని ఇది దుర్మార్గమైన చర్యలు అన్నారు నిత్యం కార్మికుల వేతనాల పట్ల వాళ్ల సమస్యల కోసం నిత్యం పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాల మీద పోరాడుతున్న ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దొంత బైన నాగేశ్వరరావు భూక్య రాములు కూరపాటి నరసింహారావు ఎల్లూరి



రామచంద్ర రావు వెంకటేశ్వర్లు కిలారి నాగరాజు కాల్ సాని సాయి షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం రేవంత్ పాలనలో రైతులకు దుర్భిక్షం

**- కల్వల ప్రాజెక్ట్ పూర్తి చేయకుంటే ఆందోళన తప్పదు**
**- ఆరు గ్యారంటీలు.. 420 హామీలను నెరవేర్చని 420 కాంగ్రెస్ ప్రభుత్వం**
**- ప్రజలంతా మన వైపే.. విజయం కూడా మన వైపే**
**- వివిధ పార్టీల నుండి బి ఆర్ఎస్ పార్టీలోకి చేరిక**
**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 4(తెలంగాణ పత్రిక).**



తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఎగనామం పెట్టి రైతులను నడిరోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. శనివారం వీణవంక లోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించకుండా రైతులను రోజుల తరబడి యూరియా కేంద్రాల ముందు నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలతో 420 మోసపు హామీలు ఇచ్చి 420 ప్రభుత్వంగా ప్రజల ముందు నిలిచిందని అన్నారు. ముఖ్యంగా రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. బోనస్ విషయంలో కూడా ఇప్పటివరకు రైతులకు అందించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అదొగతి పాలవుతుందని అన్నారు. వీణవంకకు సంబంధించిన రైతులకు కలువల ప్రాజెక్టు పూర్తయితే చాలామంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, వెంటనే కల్వల ప్రాజెక్టు పూర్తి చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతానని హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దమన కాండను గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన చేసిందేమీ లేదని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లో ఇక్కడ రెండు వర్గాలు ఉన్నాయని, బీఆర్ ఎస్ కి ఒకే ఒక్క వర్గం ఉందని, అది కేసీఆర్ వర్గమని అన్నారు. అసలు ఈ పార్టీలో పోటీ చేసే అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి చెంది ఉన్నారని, ప్రజలంతా కేసీఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని అన్నారు. రానున్న



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇకపై జరిగే ప్రతి ఎన్నికలోను ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమని అన్నారు. వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాలా బాలకిషన్, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ లతా, శ్రీనివాస్ లతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురవి పోలీస్‌ల పనితీరుకు ప్రతి ఒక్కరు శహబాష్

**కురవి అక్టోబర్ 04 ( తెలంగాణ పత్రిక )**

వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ సహనాబేగం అనే మహిళ తన ఇద్దరు మనవరాళ్లతో కలిసి మహబూబాబాద్ పట్టణంలోని కురవి గేట్ వద్ద ఆటో ఎక్కి బేతోల్ గ్రామ స్టేజి వద్ద దిగి తన చెల్లి ఇంటికి వెళ్ళిన సహనా బేగం తర్వాత ఆమె తన బ్యాగ్ ని ఆటో లోమర్చిపోయిన విషయం గుర్తు వచ్చి బోరున విలపిస్తూ బాధితురాలు వెంటనే కురవి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు ఇవ్వగా వెంటనే చాకచక్యంగా స్పందించిన ఎస్సై జయ కుమార్,




మహిళా కానిస్టేబుల్ అనిత, కానిస్టేబుల్ రమేష్‌లు సాంకేతికత ఆధారంతో ఆటో మరిపెడ వైపు వెళ్తుందని గుర్తించి బాధితురాలిని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని పురుషోత్తమయగూడెం వద్ద ఆ ఆటోను గుర్తించి ఆ ఆటోను చెక్ చేయగా బ్యాగ్ దొరకడంతో పాటు బ్యాగ్‌లో ఉండాల్సిన తులం బంగారం, రెండు స్మార్ట్ సెల్ ఫోన్స్ కూడా భద్రంగా దొరికాయి. కురవి పోలీస్‌లు అత్యంత వేగంగా స్పందించిన తీరుకు బాధితురాలు కన్నీటి పర్యాంతమవుతూ ధన్యవాదాలు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అత్యంత చాకచక్యంగా వేగంగా బాధితురాలికి న్యాయం చేసిన కురవి పోలీస్‌ల పనితీరును ప్రతిఒక్కరూ శహభాష్ అంటూ అభినందిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత

**ముధోల్,04అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని అష్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దాతలు విరాళాలు అందజే యడం అభినందనీయమని మండల విద్యాధికారి గోపిడీ రమణారెడ్డి అన్నారు. శనివారం ఆష్ట గ్రామానికి చెందిన నిగ్వ శ్రావణ్ రెడ్డి రూ.20వేల ఆల్ ఇన్ వన్ ప్రింటర్‌ను విరాళంగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామానికి చెందిన యువకులు ముందుకు రావడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లోనే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సునంద, సాయి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సొసైటీ ఉంది కానీ కల్తీ కల్లు తయారు చేస్తారు

**- కల్లు ఇతర డిపోల నుంచి దిగుమతి ఎక్సైజ్ శాఖ నిబంధనలు గాలికి వదిలి ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో జోరుగా కల్తీకల్లు అమ్మకాలు**
**- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కృత్రిమ కల్లు మాఫియా.**
**- ముడుపులతో సరిపెట్టుకుంటున్న ఎక్సైజ్ శాఖ.**

సంగారెడ్డి అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..






ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో కల్తీకల్లు మాఫియా పేట్రేగిపోతున్నారు విచ్చలవిడిగా ఎక్సైజ్ శాఖ అనుమతులు లేకుండానే ఇస్తారాజ్యంగా కల్తీకల్లు తయారు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని విచ్చల విడిగా కల్తీకల్లు గ్రామాలకు పట్టణాలకు సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో ఆటలాడుకు ంటున్నారు. కల్తీ కళు ్ళ అరికట్టడానికి ఏర్పాటు చేసిన ఎక్సైజ్ శాఖ ముడుపులతో సరిపెట్టుకుంటుంది. ఇంకేముంది ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో కల్తీకల్లు రాజ్యమేలు తుంది. ఈ కల్లుకు బానిసలైన ఎంతోమంది ఆరోగ్యం బారిన పడి మంచానికి పరిమితమవుతున్నారు చౌకగా లభించే కల్తీకల్లుకు బానిసై పని బాట లేకుండా కళ్ళు దుకాణాలకు పరిమితమవుతున్నారు. చౌకగా లభించే కల్తీ కల్లుకు బానిసై పని బాట లేకుండా కళ్ళు దుకాణాలకు కళ్ళు లేకుంటే ఒక గంట అయినా బతికే అవకాశాలు లేకుండా ఈ కళు ్ళ మాఫియా చేస్తుంది. ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో అవసరమైన ఈత చెట్లు ఉన్న గాని. రియల్ ఎస్టేట్ మూలంగా ఈతవనాలు లేకుండా పోతున్నాయి ఇవి దశాబ్దాల క్రితం ఉమ్మడి జిల్లాలో ఎక్కడ చూసినా స్వచ్ఛమైన కళ్ళు లభించింది ప్రస్తుతం ఈతవనాలన్నీ అంతరించిపోయి. సాగు భూములను కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భవనాలుగా ఏర్పాటు చేసి ఉన్నటువంటి వనాలను తీసేసి ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ రంగమే ముందుకు వస్తుంది ఇలాంటి అప్పుడు ప్రజలు ప్రాణాలతో చల్లగా మారుతున్న కళు ్ళ కల్తీ మాఫియా వాస్తవానికి గౌడ సంఘానికి చెందిన వ్యక్తులే ఈ కళ్ళను అమ్మాలి కానీ. డిపోలకు బానిసలుగా మారిన ఎక్సైజ్ శాఖ అధికారులకు. ముడుపులు ముట్టడంతో ఇలాంటి కృత్రిమ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాడ మాడుతున్నారు. బలం మరియు రాజకీయ బలం. ఎక్సైజ్ శాఖ పై కన్నేసి వారికి ముడుపులు అందించి పలు ఊర్లలో డిపోలుగా తయారుచేసి స్వచ్ఛమైన కళ్ళు లేకుండా కల్తీకల్లును మాఫియా దందాలు చేయాలని ఉండగా ఆర్థికంగా దెబ్బ కొడుతున్నారు. అటు గీత కార్మికులు పుట్టగొడుతున్నారు నిజమైన గీత గీత కార్మికుల కార్మికుల యొక్క పుట్టగొడుతూ నిజమైన కార్మికులను లేకుండా చేస్తున్నారు బోరు మోటరు కల్తిమందు ఉంటే చాలు కూలి మనసులతో పని చేయించుకొని దంద నడుపుతున్నారు. అన్ని తెలిసినా ఎక్సైజ్ శాఖ వారు కళ్ళు మూసుకుని ముడుపులు చెల్లించుకుని ఊక్కుంటున్నారు. ఇప్పటి కైనా అధికారులు కల్తీ కల్లు పై నిగబెట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాన్షీరాం 19వ వర్ధంతిని జయప్రదం చేయాలి

**- కర పత్రాలు విడుదల చేసిన నాయకులు**

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక)



ఈనెల 9న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో నిర్వహించే కాన్షీరాం 19వ వర్ధంతిని పార్టీ శ్రేణులు,బహుజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా ఇంఛార్జి వరికిళ్ళ మల్లేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం వర్ధంతి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికార ప్రదాత,భారత సామాజిక శాస్త్రవేత్త, బడుగుల ఆశాజ్యోతి, బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. బహుజనులను రాజకీయంగా చైతన్యం చేసి అధికారం వైపు నడిపి ఉత్తరప్రదేశ్ లో బీఎస్పీని అధికారంలోకి తెచ్చి అట్టడుగు వర్గాలకు మేలు చేసిన వ్యక్తి కాన్షీరాం అని కొనియాడారు. భారత రాజకీయ యుద్ధభూమిలో ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదంతో మనువాదుల గుండెల్లో వణుకు పుట్టించి బహుజనుల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు కాన్షీరాం అని గుర్తు చేశారు. కాన్షీరాం వర్థంతి కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బహుజనులందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, మంథని నియోజకవర్గ ఇంచార్జీ జనగామ రవి కుమార్, రామగుండం అసెంబ్లీ ఇంఛార్జి జింక ఉదయ్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జన్మదిన వేడుకలు

**- నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయానికి మారుపేరు మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు**
**- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ దేవాదాయ ధర్మాదాయ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా జువ్వాడి రత్నాకర్ రావు రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయం**
**- స్తంభంపల్లి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి అభిమాని పొడేటి రవి**

వెల్గటూర్ అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక)





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ దేవాదాయ ధర్మాదాయ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 98 వ జన్మదిన వేడుకలు జువ్వాడి అభిమాని వెల్గటూర్ మండలం స్తంభంపల్లి ఆలయ మాజీ చైర్మన్ పోడేటి రవి ఆధ్వర్యంలోని జువ్వాడి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వృద్ధులకు అరటి పళ్ళు పంచారు అనంతరం జువ్వాడి అభిమాని స్తంభంపల్లి ఆలయ మాజీ చైర్మన్ పొడేటి రవి మాట్లాడుతూ నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయాలకు నిదర్శనంఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, స్టాంపుల రిజిస్ట్రేషన్ శాఖ మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు అని ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివని చిరస్మరణీయమని గుర్తు చేసుకుంటూ అప్పటి బుగ్గారం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రిగా బుగ్గారం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమలు మరవలేనివని ముఖ్యంగా నియోజక వర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన సీసీ రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీటి సౌకర్యం, రైతుల కొరకు సాగునీటి లిఫ్ట్ లా ఏర్పాటు సౌకర్యం ఉచిత విద్యుత్ అలాగే ధర్మపురి మండల కేంద్రంలో కానీ ఆలయా అభివృద్ధిలో తనకు తానే సాటి అనే విధంగా ఎంతగానో బుగ్గారం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు అవినీతికి తావు లేకుండా అవినీతి అధికారుల పట్ల సింహ స్వప్నంలో మెదిలారు నిరుపేదల పట్ల ప్రేమ రైతులను ఆదుకునే తత్వం మాట ఇచ్చారంటే మడమ తిప్పని నేత మన దేవాంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు అని అదే విధంగా మన స్తంభంపల్లి, వెంకటాపూర్, పాశిగామ, బీరసాని గ్రామలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు స్తంభంపల్లి ఆలయానికి ధూప దీప నైవేద్యం మొట్టమొదటగా మన గ్రామానికి ఏర్పాటు చేయించారని సబ్ స్టేషన్ నిర్మాణం విద్యాలయాల నిర్మాణం ఆలయానికి విద్యుత్ ఏర్పాటు రోడ్డు ఏర్పాటు లోత్తునూరు టూ స్తంభంపల్లి స్టేజి వరకు రోడ్డు నిర్మాణం ఈ రోడ్డుతో మన ప్రాంతానికి భూములకు రేట్లు వచ్చాయి స్తంభంపల్లి చెరువు రిపేరుకు పది లక్షలు మంజూరు ఎల్లమ్మ ఆలయానికి బోరు వసతి సంఘ భవనాలు ఇలా ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకెన్నో అభివృద్ధి సంక్షేమాలు ప్రతి గ్రామాలలో జరిగాయి. ఇవన్నీ మన జువ్వడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి అని ఇలా నియోజకవర్గంలో గ్రామాల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేసినా మహానేత మన జువ్వాడి రత్నాకర్ రావు అని ఆయన చేసిన సేవలు కొనియాడుతూ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీ సర్పంచ్ అల్లం శంకరయ్య, నాయకులు జువ్వాడి అభిమాని భూపల్లి జాన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరి ప్రశాంత్, స్తంభంపల్లి ఆలయ చైర్మన్ చింతల రాజయ్య, మేర సూరయ్య, లవంగం తిరుపతి, లవంగం సత్తయ్య, కుమ్మరి సత్తయ్య, పాదం మహేష్, సంఘపు భాగ్యచందర్,పొడేటి రాజేందర్,శంకరయ్య, జక్కుల స్వామి, లవంగం రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జువ్వాడి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పాల కేంద్రం ఖాతాదారుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- ఆర్థిక సహాయం అందించిన పులి రాజశేఖర్**

పరకాల నియోజకవర్గం అక్టోబర్ తెలంగాణ పత్రిక

సంగెం మండలం, కుంటపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కర్ద్దారి సంజీవ్ కుటుంబానికి నేనున్నానంటూ సంగెం పాలకేంద్రం సేకరణ పులి రాజశేఖర్ పాల ఖాతాదారులు అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయం వారి కుమారులు రాకేష్, వెంకటేష్,లకు 5,000/రూ నగదు రూపంలో అందజేశారు. పాలకేంద్రం ఖాతాదారుని కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని పులి రాజశేఖర్ భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం రైతులు గోలి అశోక్, సింగం రాజు, యార,శ్రీకాంత్, ఎరుకల శంకర లింగం, పెంతల శ్రవణ్, పెల్లి శంకర్, మరియు ఆ గ్రామ నాయకులు యార బాలకృష్ణ, జున్న రాజు యాదవ్, హరీష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## రాంరెడ్డి దామోదర్ రెడ్డికు నివాళులర్పించిన ఎన్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 04:

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణ వార్త విని ఎన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి గ్రామానికి సందర్శించి వారినీ, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిషన్ నాయక్ మరియు వాసిరెడ్డి నాగేశ్వరావు,ములకలపల్లి రవి, డాక్టర్ రాంబాబు,మరియు మాజీ సర్పంచ్ నరసరావు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయుడి కోసం నిరసన చేసిన గ్రామ ప్రజలు




ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 04:

ఏన్కూర్ మండలం తిమ్మారావు పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న చంద్రశేఖర్ అనే ఉపాధ్యాయుడిని డిప్యు టేషన్ మీద కొత్త మేడిపల్లికి బదిలీ చేయటాన్ని గ్రామస్థులు,విద్యార్థుల తల్లి దండ్రులు పాటశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. సుమారు 60 మంది పిల్లలు ఉన్న పాఠశాల లో ముగ్గురు ఉపాద్యాయులు ఉండగా ఒకరిని బదిలీ చేయటంతో గ్రామ స్థులు నిరసన వ్యక్తం చేస్తూ మళ్ళీ సదరు ఉపాధ్యాయుడిని తిరిగి పాటశాల కు రప్పించాలని డిమాండ్ చేశారు. చంద్రశేఖర్ వల్లే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని పిల్లలు చక్కగా చదువుతున్నారు అని తనని వెంటనే రప్పించాలని ఈ సందర్భంగా సంబంధిచిన అధికారు లను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ధరూర్ ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 4




జగిత్యాల పట్టణం లోని ధరూర్ క్యాంప్ లో గల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన క్షుద్ర పూజ కలకలం రేపింది. ఇట్టి పూజలతో భయాం దోళనలో ఉపాధ్యా యులు, విద్యార్థులు. సంబధిత అధికారులు స్పందించాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు. క్షుద్ర పూజలు చేసిన వారిని వీలైనంత తొందరగా గుర్తించి శిక్షించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు దర్యాప్తు జరుపుతు న్నామని పోలీసులు తెలిపారు.

## వైభవంగా ముగిసిన దుర్గామాత శోభాయాత్ర

సదాశివనగర్, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. సదా శివ నగర్ మండల వ్యాప్తంగా నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక పాటలు, యువతీ యువకులు ఆటపాటలు, కోలాటాలు, భజనలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు అమ్మవారి చీరెలు, లడ్డు, ఇతర సామగ్రిని వేలం వేయగా భక్తులు పోటీపడ్డారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి విగ్రహాలను సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలించిన ఎంపీఓ



గంగాధర అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక) :

రానున్న ఎన్నికల నేపథ్యంలో గంగాధర మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీఓ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా కేంద్రాలలో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, గది పరిస్థితులు, వంటి అవసరమైన వసతులపై ఎంపీఓ సమగ్రంగా తెలుసుకున్నారు. కేంద్రాలలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీఓ మాట్లాడుతూ, "ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేయాలి. అవసరమైన చోట త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలి," అని పేర్కొన్నారు.

## సంగారెడ్డి నుంచి గణేష్ గడ్డ గణపతి ఆలయం వరకు పాదయాత్ర



సంగారెడ్డి అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి లోని శ్రీ నవరత్నాల దేవస్థానం నుంచి గణేష్ గడ్డలోని వరసిద్ధి వినాయక ఆలయం వరకు అయ్యప్ప స్వామి భక్తులు శనివారం మహా పాదయాత్ర నిర్వహించారు. శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాము గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గణేష్ గడ్డలోని గణపతి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ పాదయాత్ర లో గురు స్వాములు జయప్రకాష్, శ్రీశైలం, మాణిక్ రెడ్డి, విశ్వనాథరావు, పులిపాక వెంకన్న సత్యనారాయణ పాల్గొన్నారు.

## గడ్డం సాయికృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని అంకుస్ పల్లికి చెందిన గడ్డం సాయికృష్ణ (29) ప్రమాదవశాత్తు ఇటీవలే రైలు ప్రమాదంలో మృతి చెందగా, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం సాయంత్రం అంకుస్ పల్లి లోని గడ్డం సాయికృష్ణ నివాస గృహానికి వెళ్లి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్రపటానికి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ పరామర్శలో మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్, బిఆర్ఎస్ అధ్యక్షులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



కొదురుపాక(సిరిసిల్ల), తెలంగాణ పత్రిక, అక్టోబర్ 04

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. రజిత రాజన్న సిరిసిల్ల బోయినపల్లి మండలంలోని కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో హాజరు రిజిస్టర్సు, కేంద్ర ఆరోగ్య పథకాల పలు రికార్డులను పరిశీలించి, వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాల్సిందిగా లేనియెడల సి,సి, ఎ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని, రక్త పరీక్ష ల్యాబ్ ను పరిశీలించి సకాలంలో జిల్లా కేంద్ర(టీ, హబ్) తెలంగాణ ల్యాబ్ కు పంపించవలసిందిగా మరియు0-5 సంవత్సరాల వ్యాధి నిరోధక టీకాల(వ్యాక్సిన్) నిలువలను, మందుల నిల్వల ను పరిశీలించి వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రేణు ప్రియాంకకు సూచిస్తూ, ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించవలసిందిగా సూచనలు సలహాలు అందించడం జరిగింది.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మట్టా దయానంద్.

వేంసూరు, అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక)

వేంసూరు మండలం, చౌడవరం గ్రామానికి చెందిన గొర్ల సంజీవరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నిరాడంబరత నిస్వార్థ నేత జువ్వాడి మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ అక్టోబర్ 4(తెలంగాణ ప్రతిక):

సర్పంచిగా పనిచేసినా సమితి అధ్యక్షుడిగా సేవలందించినా రాష్ట్ర మంత్రి హోదాలో తిరిగినా ఆయన తుది శ్వాస విడిచే వరకు నిరాడంబరత.. నిస్వార్థ నేతగా ప్రజల మనలను పొందిన దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ



అనుసరణీయమన్నారు. అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని,ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన రాజకీయ దిగ్గజాలతో ఆయన కదం పదం కలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్, అత్తినేని గంగారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, షాకీర్, బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్, మున్ను, రాజారెడ్డి, చింతలపల్లి గంగారెడ్డి, తలారి రాజేష్, కోడిపెళ్లి ఆంజనేయులు, బొడ్డం అంజిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్, నరేష్, సాయి, సంతోష్, రాజేందర్ సాగర్, రామ్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో డీఎస్పీగా ఎన్నికైన శివకుమార్‌కు ఘన సన్మానం

ఇల్లంతకుంట అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామానికి చెందిన బత్తుల రవీందర్ కరుణ దంపతుల కుమారుడు శివకుమార్ ఇటీవల గ్రూప్-1లో డీఎస్పీగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా కందికట్కూర్ గ్రామ మున్నూరు కాపు సంఘ భవనంలో మండల అధ్యక్షుడు యాస తిరుపతి ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి శివకుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి వ్యవసాయం చేస్తూ



కష్టపడి చదివించారని, పదవ తరగతి వరకు ఇల్లంతకుంటలోని ఒక ప్రైవేటు పాఠశాలలో, ఇంటర్, డిగ్రీలను కరీంనగర్‌లో చదివినట్లు, అనంతరం హైదరాబాద్‌లో ఐఏఎస్ అకాడమీలో శిక్షణ పొందినట్లు తెలిపారు. రెండు సార్లు సివిల్స్ రాసినా కొద్దిలో కోల్పోయానని, ఆ తరువాత గ్రూప్-4 ద్వారా జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కందికట్కూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఈర్ల కిష్టయ్య, ఉపాధ్యక్షుడు బత్తుల స్వామి, క్యాషియర్ సిద్ధం కరుణాకర్, కార్యవర్గ సభ్యులు బత్తుల జోగయ్య, బత్తుల మోహన్, చదవాల సుధాకర్, పోతరాజు కనకయ్య, పేరుక సత్తయ్య, సిద్ధం మల్లేశం, పోతరాజు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి టికెట్ ఏదునూరి వీరన్నకు ఇవ్వాలని తాటికొండ రాజయ్యను కోరిన గోపి రజక

- స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు పోటీ చేయాలన్న ముత్యాల నర్సింగరావు

ఉమ్మడి వరంగల్ జిల్లా అక్టోబర్ తెలంగాణ పత్రిక

రజక కులస్తులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు ఆకాంక్షించారు. రాజకీయమే అంతిమ లక్ష్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు పోటీ చేయాలని జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యని స్టేషన్ ఘనపూర్ తన నివాసంలో 4-10-2025 శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్థానిక సంస్థల ఎన్నికల్లో లింగాల ఘనపూర్ మండలం నుంచి టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు , తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న కి లింగాల ఘనపూర్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి టికెట్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. బీసీ ఏ కులాల



హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నేరెళ్ళ విజయ్ కుమార్,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి , నేషనల్ హ్యూమన్ రైట్స్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండి సదానందం, జిల్లా నాయకులు మంతెన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేత

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 04. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం గుండంపల్లి కి చెందిన, బిట్ల హరీష్ 25వేల రూపాయలు చెక్కును, కే. లక్ష్మికి 13వేల రూపాయల గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క సూచనల మేరకు, అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కమిటీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య రీత్యా కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందినట్లయితే, దానికి సంబంధిత బిల్లులను ఎస్ఎన్ సిఎల్ సర్టిఫికెట్ లబ్ధిదారుని, బ్యాంక్ అకౌంట్, పాస్ ఫోటో, రేషన్ కార్డ్, బిల్లులను దరఖాస్తు చేసుకున్నట్లయితే అట్టి బిల్లులను పరిశీలించి కొంతవరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులను అందజేస్తుంది. కావున ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించుకోవాలని నిరుపేద వారికి ఇది ఒక వరం అలాంటిదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట మాధవులు, మైదం



వెంకన్న, టి.పద్మ, నీలం బిక్షపతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక, అక్టోబర్ 04

రుద్రారం హైస్కూల్ 1993-94 బ్యాచ్ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితుడు, మొతే గ్రామానికి చెందిన బత్తిని తిరుపతి ఆకస్మిక మృతికి స్పందిస్తూ, ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. స్నేహితుల కృషితో రూ.17,001 నగదు మరియు 50 కిలోల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. తల్లిని ఉన్నారు భార్య, మరియు చదువులో ఉన్న కొడుకు లిహన్‌కు భవిష్యత్తులో పూర్తి మద్దతుగా నిలుస్తామని స్నేహితులు తెలియజేశారు. తిరుపతి మరణ వార్త విని మనస్తాపానికి గురైన 93-94 బ్యాచ్ విద్యార్థులు, "స్నేహితుడి కుటుంబానికి



అండగా నిలవాలి" అనే సంకల్పంతో సమ్మేళనమై సహాయాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా వారు ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సేవా భావాన్ని అభినందించారు. "ఆపదలో అండగా ఉండే స్నేహితులే నిజమైన బంధువులు" అని పేర్కొన్నారు. 30 సంవత్సరాల తర్వాత కూడా విద్యార్థులు తమ స్నేహాన్ని మరిచిపోకుండా, బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన తీరు అందరికి స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం రాజేశం, బొద్దుల ప్రవీణ్, బత్తిని శ్రీనివాస్, భోగ మనోహర్, నేరెళ్ల రవీందర్, మాజీ సర్పంచి అంబటి నారాయణ, మాజీ ఎంపీటీసీ బత్తిని మునయ్య, కొలిపాక మల్లేశం, వేముల మార్కండేయులు రాణి, కళ్యాణి, నాగమణి, సుగుణ, సుధాకర్, బండారు శేఖర్, సిరిపురం రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎస్ సి ఆగికల్చర్ ర్యాంకర్ యమున కు ఘన సన్మానం

కోదాడ : అక్టోబర్ 04 ( తెలంగాణ పత్రిక)



గత నెల సెప్టెంబర్ 15 న విడుదల చేసిన అగ్రికల్చర్ ఎం ఎస్ సి ఎంట్రన్స్ ట జాతీయ స్థాయిలో 104వ ఓ బి సి కేటగిరీలో 49వ ర్యాంకు సాధించిన తమ్మర గ్రామస్తురాలు దేవరశెట్టి లక్ష్మీ లక్ష్మీనారాయణ ల కుమార్తె యమున ను ఘనంగా బిజేపి పార్టీ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజేపి రాష్ట్ర నాయకులు కనగాల వెంకట రామయ్య మాట్లాడుతూ విద్యార్థి యొక్క తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మంచి ర్యాంక్ సాధించిన యమునను అభినందిస్తూ భవిష్యత్ లో తాను చేసేటటువంటి పరిశోధనల ద్వారా పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలివోలు చిట్టిబాబు, దేవరశెట్టి సత్యనారాయణ, బొల్లు కోటేశ్వర రావు, సజ్జ వెంకటేశ్వరరావు, కనగాల పుల్లారావు, సామా రవీందర్ రెడ్డి, కోటయ్య చౌదరి, యలగందుల నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

**- పార్టీని వీడిన పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార**
**- ఆమెతోపాటు మరికొందరు**
**- మాజీ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో పృథ్వీ రెడ్డి-తార తో పాటు బిఆర్ఎస్ పార్టీలో చేరిక**

**దేవరుప్పుల, అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):**



దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీకి భారీ బిగ్ షాక్ తగిలింది. పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, ఓయూ జేఏసి నేత ఇప్ప పృథ్వీ రెడ్డితో పాటు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీని వీడి శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామం నుండి నీర్మాల గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి,వడ్లకొండ ప్రశాంత్, తీరుపెల్లి కొండల్ రెడ్డి, ఎడ్ల శ్రీను, మెట్టు వింసెట్ రెడ్డి, బత్తిని మల్లేశ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఓయూ మాజీ జేఏసీ నేత, ఇటీవల కాంగ్రెస్ పార్టీని వీడిన ఇప్ప పృథ్వీ రెడ్డి, నీర్మాల గ్రామ శాఖ అధ్యక్షులు చింతల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసి యశస్విని రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిపిస్తే, తన అత్త ఝాన్సీ రెడ్డి తో పాటు యశస్విని కూడా కష్టపడ్డ వారిని గుర్తించలేదని ఆవేదన వెలిబుచ్చారు. వీరి ప్రవర్తన వల్ల క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయామని అందువల్ల తాము రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మాజీ జిసిసి చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల నాయకులు లింగాల రమేష్ రెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి, కూతాటి నరసింహులు, ఇంటి మల్లారెడ్డి, ఎడమ నర్సిరెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వంగ అర్జున్, మైదానం జోగేశ్వర్, గొడుగు మల్లికార్జున్, చింత యాదగిరి, జోగు సోమ నరసయ్య, కారిపోతుల బిక్షపతి, కారు పోతుల యాదగిరి, పైండ్ల రవి, కోతి ప్రవీణ్, గడ్డం రాజు, వడ్లకొండ వినయ్, జేరిపోతుల సాయిలు, మూడ రవి, యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, మండల సీనియర్ నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండల జడ్పీటీసీ బరిలో, రాయల

**- క్రియాశీల రాజకీయాలలో అపారమైన అనుభవం కలిగిన వ్యక్తి, రాయల శాంతయ్య**
**- సభ్యత్వ నమోదు కార్యక్రమములో కీలకపాత్ర పోషించిన రాయల**

**కొత్తగూడెం ఆర్సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం ఈ రోజు డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్యకర్తల సమావేశం లో కొత్తగూడెం నియోజకవర్గం లో గల మండలాల వారిగా,జడ్పీటీసీ ,ఎంపీటీసీ,సర్పంచ్,వేడునంబర్స్ గా పోటీ చేసేవారి అప్లికేషన్స్ సేకరణలో భాగంగా ఈ రోజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య చుంచుపల్లి మండల నుండి జడ్పీటీసీ అభ్యర్థిగా నిలబడటానికి కాను అప్లికేషన్ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ మరియు డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్యకు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో శాంతయ్య మాట్లాడుతూ 1989 నుండి కూడా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అనాడు నుండి కూడా ఇప్పటి వరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని,ఇప్పటి వరకు కూడా ఒక సామాన్య కార్యకర్తగానే పార్టీలో కొనసాగుతున్న కానీ ఏనాడు కూడా ప్రజా ప్రతినిధిగా పోటీలో పాల్గొన లేదు1998 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్గా పనిచేశాను,2018 నుండి 2024 వరకు కొత్తగూడెం నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులుగా కొనసాగాను, 2022సం పిసిసి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ గా ఏ బ్లాక్ ఎస్సీ అసెంబ్లీ ఇంచార్జ్ గా కూడా సేవలందించాను,పిసిసి పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమములో 45వేల సభ్యత్వాలు కొత్తగూడెం నియోజకవర్గంలో చేయడానికి రేయిబగళ్ళ కష్టపడి పనిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా సభ్యత్వాలు చేయడం లో భాగస్వాముడినైనాను 2014 నుండి 2023 ఎన్నికల వరకు కూడా వీరోచితంగా పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించాను అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను చేస్తున్న మోసాలు మాయమాటలు అరాచకాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొంటూ కార్యకర్తల ందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాను అనేకమైన ధర్నాలు రస్ట రోకోలు చేయడం జరిగింది అనాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసులు ఇప్పటికీ నా మీద పది కేసులు ఉన్నాయి ఇప్పటికీ కూడా కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్న ఇన్ని జరిగిన కానీ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీకి కట్టుబడి ఉన్నామని అధిష్టానం నన్ను గుర్తించి చుంచుపల్లి మండల జెడ్పీటీసీ టికెట్ నాకు అవకాశం కల్పించి ఇస్తే నా యొక్క గెలుపు అత్యధిక మెజార్టీ తో గెలుపొందుతానని రాయల శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు,కొప్పుల రమేష్, ఓబీసీ సెల్లు చుంచుపల్లి మండల అధ్యక్షులు,సిరంగీ శ్రీనివాస్,పక్రోద్దీన్,ఫయజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్య

**- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు,ఏడవల్లి కృష్ణ**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజక వర్గం కొత్తగూడెం క్లబ్ మినీ ఫంక్షన్ హాల్, బస్ స్టాండ్ పక్కన,రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ మరియు వార్డ్ నంబర్ ఎన్నికల దృష్ట్యా, కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ తరఫున పోటీ చేయదలచిన పదవుల కోసం ప్రాదేశిక నియోజకవర్గంవారీగా మరియు మండలాల వారీగా పూర్తి వివరాలతో జత చేసిన ఫార్మాట్లో, దరఖాస్తులు చేసుకోవడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో మండలాల వారిగా ఆశావహులు దరఖాస్తు చేసు కోవడం జరిగింది కార్యక్రమములో వీరయ్య నాయకులు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు, మాజీ జడ్పీటీసీ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నారాయణరావు పటేల్**

**ముధోల్,04అక్టోబర్(తెలంగాణ పత్రిక)**



మండలంలోని అష్ట గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శని వారం బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ ఆధ్వర్యంలో అష్ట గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకులు మురళి, సురుగుల శ్రీనివాస్, సతీష్, ప్రణయ్, ముత్యంతో పాటు 50 కార్యకర్తలను పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కార్యకర్తలు పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. గత ఎమ్మెల్యే హయాంలో భోస్లే నారాయణరావు పటేల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మురళి అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని అన్నారు.ఈకార్యక్రమంలో ముధోల్, కుబీర్ మండలాల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, బషిరుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి, యువ నాయకులు రావుల శ్రీనివాస్, బంక బాబు, రవికుమార్, శివాజీ, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సత్తుపల్లి, అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి పట్టణం కు చెందిన మండపాక సత్తిబాబు కుమారుడు వరుడు చి. గంగాధర్, వధువు చి.విరిత వివాహ వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం సత్తుపల్లి పట్టణంకు చెందిన దేవబత్తని వెంకట సత్యం బాబు కుమార్తె వధువు చి. హర్షిత వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సీనియర్ నాయకులు కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్,ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శాంతి కల్యాణం

**- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు**

**హుజురాబాద్ అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక)**



ప్రముఖ పుణ్యక్షేత్రం ,అపర అయోధ్య పురి,అపర భద్రాద్రిగా పెరు పొందిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం యందు దసరా (శ్రీరామ శరన్నవ రాత్రుల వేడుకలు) అత్యతంత వైభవంగా ఊరి గ్రామ దేవాలయం నందు శనివారం రోజు నిత్య కల్యాణం తో ముగిశాయి. ఊరి గుడిలో పూజలు, అభిషేకాలు, రోజు వారి అర్చనలతో మరియు అన్నదానంతో ముగించడ్మైనది. ఈ కార్యక్రమంలో అర్చకులు వంశిధర చార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు కిరణ్ ,రాంరెడ్డి జూనియర్ అసిస్టెంట్ మల్లారెడ్డి, ఆలయ సిబ్బంది రాజు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఇచ్చోడలో జనహిత వేదిక




**తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 04:-**

విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇచ్చోడా పట్టణంలో (ఎన్జీఓ) అనే సంస్థ శుక్రవారం రోజు ప్రారంభించనైనది. ఈ కార్యక్రమంలో అనేక మంది పట్టణ ప్రముఖులు మరియు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు.ప్రజా సమస్యలు, విద్య, వైద్యం, వ్యవసాయం మరియు పర్యావరణ తదితర అంశాల పట్ల దృష్టి కేంద్రీకరించి, పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు కొనసాగించాలని నిర్ణహించనైనది. కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడుగా విశ్రాంతి మండల తహసీల్దార్ కిన్నెర్ల మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విశ్రాంతి ఉపాధ్యాయుడు రమేష్, కోశాధికారి గా వీకే ప్రకాష్ ఉపాధ్యాయులుగా బొడ్డు భోజారెడ్డి , అంబయ్య, సంయుక్త కార్యదర్శి లుగా విశ్రాంతి ఉపాధ్యాయుడు భోజారెడ్డి, ఇస్తారి, సలహా దారులుగా విశ్రాంతి ఉపాధ్యాయుడు జీవన్ రెడ్డి, ఆరోగ్య శాఖ అధికారి బ్రహ్మ నంద రెడ్డి, సాంస్కృతిక ఆర్గనైజర్గా గట్టు నర్సయ్య, క్రీడల శాఖ ఆర్గనైజర్గా తోట వెంకట్రావు లతో 21 మంది సభ్యులతో కమిటినీ ఏర్పాటు చేసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా జన హిత వేదిక ఆవిర్భావం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## ఇల్లంతకుంటలో దసరా ఉత్సవాలు ఘనంగా మామిడి శ్రీకాంత్ లక్కీడ్రా బైక్ గెలుపు



**ఇల్లంతకుంట, అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో దసరా ఉత్సవాలు భక్తి, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. గ్రామస్తులు సరళమ్మ దేవతకు పూజలు చేసిన తర్వాత, డప్పు చెప్పులతో ఊరేగింపు నిర్వహించి, ఊరి చివర జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి ఆకులను పరస్పరం పెట్టుకొని ఆలింగనం చేసు కున్నారు. తల్లిదండ్రులుకు జమ్మి ఆకులు పెట్టి ఆశీర్వాదాలు పొందారు. దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించగా, మామిడి శ్రీకాంత్ ఎలక్ట్రిక్ బైక్ బహు మతిగా గెలుచుకున్నారు.బహుమతి అందజేసిన మాజీఎంపీపీగుడిసె ఐలయ్య. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ఉత్సవ సమితి అధ్యక్షుడు నాగ సముద్రాల బాలకృష్ణ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.దుర్గాదేవి నిమజ్జన సమయంలో మహిళలు నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఉత్సవాలు భక్తి, ఆనందభరితంగా విజయవంతంగా ముగిశాయి.

## శివకేశవ ఆలయ చైర్మన్‌లను సన్మానించిన బీజేపీ నాయకులు

**ముస్తాబాద్ అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక)**



ముస్తాబాద్ పట్టణంలోని శివకేశవుల ఆలయ చైర్మెన్గా మిరిదొడ్డి శారయ్య, వైస్ చైర్మన్గా మీసా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారిని ముసా_బాద్ మండల బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,చిట్నేని శ్రీనివాస్ రావు,మీసా శంకర్,కామేటి కారి పద్మ,బూత్ అధ్యక్షులు ధీటి సత్తయ్య,కాసరపు రవి,కట్కం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ముధోల్: 04అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండల పాత్రికేయులు రాహుల్ తండ్రి రాంజీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలన్నారు. ఎల్లవేళలా తాము అండగా ఉంటానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, నాయకులు తాటివార్ రమేష్, వరగంటి జీవన్, ధర్మపురి శ్రీనివాస్, నరేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సర్వేయర్ సర్వే వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక,)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రముఖ సీనియర్ సర్వేయర్ తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు(95) (సర్వే వెంకటేశ్వర్లు) మరణించారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి,కాంట్రాక్టర్స్ కాలనీ, లోని ఆయన స్వగృహం లోని భౌతిక కాయానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుమారుడు, తిరుమల శెట్టి రవిశ్రీ, తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, లేబర్ సెల్ జిల్లా చైర్మన్ సాధం రామకృష్ణారావు,సకినాల రాము లింగ రమేష్, తిరుమల రమేష్, చల్లగుండ్ల వీరభద్రం,వెంకటరత్నం, చనమోలు శ్రీనివాస్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం






పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం అక్టోబర్ 04. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజున గూడూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయములో, ఎం.పి.టి.సి. ఎలక్షన్స్ కు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో, అఖిల పక్ష సమావేశము ఎర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి నామినేషన్ల ప్రక్రియ గురించి వివరించారు. ఈ కార్యక్రమములో ఎం.పి డి.ఓ , ఎం.ఆర్ .ఓ ., ఎస్ .ఐ , రిటర్నింగ్ ఆఫిసర్ ఎం.ఈ.ఓ., ప్రధానోపాద్యులు, జడ్.పి.ఎస్.ఎస్. గూడూరు, తదితరులు పాల్గోన్నారు.

# ఆదివాసి ప్రాంతాలను జనరల్ రిజర్వుడ్ చేయటం రాజ్యాంగానికి వ్యతిరేకం

- ఐదవ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో జనరల్ చేసిన స్థానాలను రద్దు చేసి ఎస్.టి రిజర్వుడ్ చేయాలి
- స్థానిక ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి
- సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక )



సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా ముఖ్యుల సమావేశం ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నందు జరిగింది,ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం,సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ మాట్లాడారు, స్థానిక సంస్థల ఎన్నికలు -2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తూ సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను రిజర్వ్ చేస్తూ విడుదల చేసిన ప్రకటనలో ఆదివాసి ప్రజానీకం అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆదివాసిలకు రిజర్వ్ చేయకుండా జనరల్ కేటాయించడం భారత రాజ్యాంగానికి, ఐదవ షెడ్యూల్ కు వ్యతిరేకం.భారత ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవి ఖనిజ సంపాదనను దోచి పెట్టేందుకు దేశంలో ఆదివాసిల హననం ఒకపక్క కొనసాగిస్తుంటే. ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులను కాలరాస్తు ఐదవ షెడ్యూలును తుంగలో తొక్కుతున్నారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉండి ఎస్టీ రిజర్వుడ్ అయి ఉన్న అసెంబ్లీ నియోజక వర్గాల ప్రాంతాల్లోని సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను కాంగ్రెస్ తన రాజకీయ ఆధిపత్యం కొరకు ఎస్టీ రిజర్వుడ్ చేయకుండా జనరల్ చేసింది. రాజకీయ ఆధిపత్యం కొరకు ఇలా చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకం కూడా. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాస్వామ్యాన్ని కూడా వ్యతిరేకం. రాష్ట్రంలోని కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో భద్రాచలం, ఇల్లందు కేంద్రంగా ఆదివాసి జిల్లాలుగా ఏర్పాటు చేయాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తే ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలను ఏర్పాటు చేయకుండా ఈ ప్రాంత ఆదివాసీలను వంచించింది. జిల్లాలోని గుండాల, ఆళపల్లి, ఇల్లందు, టేకులపల్లి, భద్రాచలం, చర్ల జడ్పిటిసి స్థానాలను ఎస్టియేతరగా రిజర్వుడ్ చేయడమనేది ఈ ప్రాంత ఆదివాసీల హక్కులను కాలరాయడమే. అంతేకాకుండా ఈ ప్రాంత ఖనిజ సంపదను అతి సులువుగా దోచుకు నేందుకు చేసిన కుట్ర కూడా. తక్షణమే రాజ్యాంగం మరియు ఐదవ షెడ్యూల్ ప్రకారం ఆదివాసి ప్రాంతాల్లోని స్థానిక సంస్థల స్థానాలను ఆదివాసీలకే రిజర్వుడ్ రిజర్వ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా నాయకులు ఉప్పరబోయిన రామ్మూర్తి, మల్లూరి సుగుణ, ఎ సాంబ, జె గణేష్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు జీవన దాయకంగా “ఇస్మాయిలీ సివిక్” ఉచిత వైద్య శిబిరం

- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌లో “ఇస్మాయిలీ సివిక్” ఆధ్వర్యంలో, “ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్” సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం అని కొనియాడారు. అనేక సంవత్సరాలుగా సేవాతత్పరంగా నిరుపేదలకు వైద్య సేవలను అందిస్తున్న ఇస్మాయిలీ సివిక్ సంస్థ నిజమైన సేవా దృక్పథంతో ముందుకు సాగుతోందన్నారు. ఆరోగ్య రక్షణలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అమూల్యం అని, రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఎంతో మందికి ఉపయోగపడేలా సేవలు చేయాలని కోరుకుంటు న్నానన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. శిబిరంలో పదికి పైగా ప్రముఖ ఆసుపత్రుల వైద్య బృందాలు పాల్గొని, దాదాపు 400 మందికి పైగా నిరుపేదలకు వైద్య సేవలు, పరీక్షలు, ఉచిత ఔషధాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజన ప్రజలను అడివికి దూరంచేసే కుట్రలు మానుకోవాలి

- స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ స్తత చాటుదాం
- రేపు ఖమ్మంలో జరిగే సీపీఐ శతపసంతాలు వేడుకల సన్నాహక సమావేశాని జయప్రదం చేయండి
- సీపీఐ కార్యకర్తలను కంటికిరెప్పల కాపాడుకుంటాం
- గుండాల, ఆళ్లపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న, జిల్లా కార్యదర్శి, ఎస్.కె, సాబీర్ పాషా

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల ఆలపల్లి, సిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, సిపిఐ కార్యకర్తల్లో కంటి రెప్పలా కాపాడుకుంటానని, వారికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి వచ్చిన యెడల వారికి, నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, ఈ సభవంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు వాగబోయిన రమేష్, కొమరం హనుమంతు, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు బట్టిముందు ధర్నా చేస్తున్న రాకస్పేట్ గ్రామ అభివృద్ధి కమిటీ పదో వార్డు ప్రజలు నాలుగో నెంబర్ కళ్ళు బట్టిని బందు చేయించడం జరిగింది

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 4.





నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రాకస్పేట్ పదో వార్డులో నాలుగో నెంబర్ కల్లుబట్టిని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గతంలో 12 రూపాయలు ఉన్న సీసా ధర ఇప్పుడు 14 రూపాయలు పెంచడంతో వార్డు సభ్యులందరం కలిసి ఉదయం నుండి సాయంత్రం వరకు శాంతియుత ధర్నా నిర్వహించడం జరుగుతుంది ఇప్పటివరకు ఒక గౌడ్ కూడా మా దగ్గరకు వచ్చి మాట్లాడిన పాపాన లేదు ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగింది కానీ ప్రత్యక్షంగా వచ్చి మాట్లాడలేదు ఇప్పటివరకు వారు వచ్చి కలిసి మాట్లాడేంతవరకు మేము ఈ యొక్క ధర్నా కొనసాగిస్తాం రోజుకు ఒక్కొక్కరు మూడు సి స లు కల్లు తాగుతారు కాబట్టి దయచేసి గతంలో అమ్మిన ధరను కొనసాగించాలని మా యొక్క డిమాండ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు. ఏషాల రవీందర్. గుంజరి రాములు మల్లెపూల ప్రభాకర్ లింగ రెడ్డి ఎర్రం సాయిలు తోకల చిన్న సాయన్న మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# బుద్ధ విహార్ లో మాజీ స్పీకర్ బాల యోగి వర్ధంతి

వాంకిడి ,అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):-



భారత మాజీ లోక్ సభ స్పీకర్ గంటి మోహన చంద్ర బాల యోగి 23వ వర్ధంతిని శనివారం మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు 1998 నుండి 2002 వరకు లోక్ సభ స్పీకర్ గా పదవి బాధ్యతలు నిర్వహించిన మొదటి దళిత నాయకుడని ఒక చిన్న గ్రామంలో పెరిగిన బాలయోగి తన ప్రాథమిక విద్య కోసం వేమవరం గ్రామానికి ప్రయాణించాల్సి వచ్చిందని, ఆయన కాకినాడలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి న్యాయ పట్టా పొందారని ఆయన 12వ లోకసభ స్పీకర్ గా పనిచేస్తున్నప్పుడు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి తెలిపారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రేలు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు వినేష్ ఉప్రే,ఆర్పిఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యామ్ రావు దొందుజి దుర్గే, సిద్దార్థ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దుర్గం దీపక్,కొయ్యల మహేష్, నాయకులు దుర్గం డిలాజీ, మనోజ్, మరియు స్వాగత్ ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల పై సన్నాహ సమావేశం

**– ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి..**

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 4( తెలంగాణ పత్రిక).



భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల సన్నాహ సమావేశం మండల కేంద్రం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో జెడ్పిటిసి తోపాటు ఎంపీపీ భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని, స్థానిక ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు పరిధిలోని మండలానికి అత్యధిక నిధులు కేటాయించిన సందర్భంగా ప్రజలు స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపికి ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పని చేస్తుందని, ప్రజలలో మంచి వాతావరణం ఉన్నది దాన్ని ఓట్ల మలుచుకొని అత్యధిక ఎంపిటిసి జడ్పీటీసీ గెలుపు పునాది వేసుకోవాలి. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదిగంటి సాగర్ రెడ్డి, పుప్పాల రఘు, బీజేపీమాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మాడుగురి సమ్మిరెడ్డి, గొడుగు వినోద్, సిలివేరు గణపతి, అడిచర్ల రాజు, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్, భాస్కర్, ఉడుత కుమార్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి రెడ్డి ఎల్లగౌడ్, విజేందర్ రెడ్డి, ప్రభాకర్, దాట్ల వీరాస్వామి, వెంకటేష్, లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు

**– హిందూ మనోభావాలను దెబ్బతీసేందుకు ఇది పెద్ద కుట్ర**
**– ఆలయాన్ని మూసివేస్తే వేలాదిమంది హిందువులతో ఆందోళనలు**
**– పునర్నిర్మాణంలో దర్గాను తరలించండి.. హిందువులకు విముక్తిని కల్పించండి**
**– ముస్లిం మసీదులలో ఎక్కడైనా హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా..!**
**– మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకు..?**
**– వేములవాడ ప్రెస్ మీట్ లో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఫైర్**

వేములవాడ, అక్టోబర్, 04, తెలంగాణ పత్రిక.



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉందని ఆయన దుయ్య బట్టారు. సుమారు వందల కోట్లతోకాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బందు చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన కోరుకునేది లేదని వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మరియు సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు యాదవ సంఘం విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు

వేములవాడ, అక్టోబర్, 04, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, యాదవ కుల ఐక్యతను మరింత బలపరచేందుకు కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం రోజున వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రోడ్‌లో ఉన్న యాదవ సంఘం కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. ఆ సమావేశానికి యాదవ కులానికి చెందిన ప్రతీ ఒక్కరు పెద్ద సంఖ్యలో హాజరై సంఘ బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలు, సంఘ అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు, సభ్యత్వ నమోదు విధానం వంటి అంశాల పై విస్తృత చర్చ జరగనున్నట్లు తెలిపారు. సంఘ కార్యకలాపాలను ప్రతి గ్రామానికి విస్తరించే దిశగా సభ్యులందరూ చురుకుగా ముందుకు రావాలని నాయకులు కోరారు. సమాజ అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యం అని, కుల ఐక్యతతోనే సంఘం మరింత బలపడుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బండ మల్లేశం, యెస తిరుపతి, వాసం మల్లేశం, నక్క కొమురయ్య, అంజయ్య, బత్తుల మహేందర్, నల్లవేణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ దే

**– 420 హామీలు ఇచ్చి అమలు చేయని రేవంత్ ప్రభుత్వం**
**– ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నేతలను నిలదీయండి**
**– బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయండి**
**– రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల, అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):





అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ లేనని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా శనివారం దేవరుప్పుల మండల బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తిరుమల గార్డెన్ లో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. కార్యక్రమానికి మాజీ మంత్రి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరాజుపల్లి, నీర్మాల గ్రామానికి చెందిన పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, ఓయూ జేఏసి నేత ఇప్ప పృథ్వీ రెడ్డితో పాటు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా వీరితో పాటు నీర్మాల గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి,వడ్లకొండ ప్రశాంత్, తీరుపెల్లి కొండల్ రెడ్డి, ఎడ్ల శ్రీను, మెట్టు వింసెట్ రెడ్డి, బత్తిని మల్లేశ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 420 మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాడని రెండేళ్లు గడిచినప్పటికీ వాటిని అమలు పరచడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల బాకీ కార్డులను చూపించి తరిమి కొట్టాలన్నారు. అదే విధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో సంచిత స్థానం ఉంటుందని వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారందరినీ కలుపుకొని వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మాజీ జిసిసి చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల నాయకులు లింగాల రమేష్ రెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి, కూతాటి నరసింహులు, ఇంటి మల్లారెడ్డి, ఎడమ నర్సిరెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వంగ అర్జున్, మైదానం జోగేశ్వర్, గొడుగు మల్లికార్జున్, చింత యాదగిరి, జోగు సోమ నరసయ్య, కారిపోతుల బిక్షపతి, కారు పోతుల యాదగిరి, పైండ్ల రవి, కోతి ప్రవీణ్, గడ్డం రాజు, వడ్లకొండ వినయ్, జేరిపోతుల సాయిలు, మూడ రవి, యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, మండల సీనియర్ నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం,గిర్నిబావి జీఆర్బి గార్డెన్ లో జరిగిన నల్లబెల్లి మండలానికి చెందిన మిత్రుడు వర్ధం నర్సింహ రెడ్డి సాయి ప్రసన్న గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,చెల్పూరి రాజు, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి,కొండపాక మధు,నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము,కిసరి సాంబరాజు,అచ్చ దయాకర్,కొంకిస విఘ్నేష్,జూలూరి మనీష్,సీనియర్ నాయకులు అన్న లింగన్న,మోకీడే ప్రభాకర్,నూతనకంటి శ్రీను,ముప్పారపు జగదీష్,బానోత్ రమేష్, వీరభద్రు, గొర్రె దూడాలు,పొగాకు విఘ్నేష్,అచ్యుత్,సకినాల నరేష్,కొత్తూరు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## యాకోబు మనవరాలు బారసాల కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వనమా రాఘవేంద్రరావు



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నియోజకవర్గ పరిధిలోని, కొత్తగూడెం టౌన్ లోని, ఉర్దూగర్ మాజీ కోఆర్డినేటర్ 22వ వార్డు యాకూబ్ మనవరాలు బారసాల కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్.కె అన్వర్ పాషా, కొట్టి వెంకటేశ్వర్లు,మాజీ కౌన్సిలర్ కాసులు వెంకట్ ఎంఏ రజాక్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు యాకూబ్ నవతన దాసరి నాగేశ్వరావు శేషాద్రి వినోద్ బత్తుల మధు చందు నాగబాబు కొల్లు పద్మ కొండలరావు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట, అక్టోబర్ 4: తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పల రామచంద్రం, యువజన సంఘాల అధ్యక్షులు ఉప్పల అమరేందర్, ఉప్పల వేణు, బోనగిరి కిషన్, రాము, నార్ల రాంకిషన్, దొంతుల శంకర్, అనిల్, అశోక్, వెంకటేష్, నార్ల దినేష్, దినేష్, సాయి, పవన్ తదితర వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**– చెక్కును అందజేసిన మాజీ సర్పంచ్ ధరంసోత్ దంజ్యా నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం అక్టోబర్ 04, (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, హరిచంద్రు తండా గ్రామ పంచాయతీ కి చెందిన, బానోతు శ్రీను, తండ్రి నాజ్యకు, మహబూబాబాద్ శాసన సభ్యుడు డాక్టర్ భూక్యా మురళి నాయక్ సహకారం తో, 44.500 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును, గాజుల గట్టు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ధరంసోత్ దంజ్యా నాయక్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మ సోతు బాలు నాయక్, బోడ రాజు, యూత్ అధ్యక్షుడు ధర్మసోతు గణేశ్, బోడ శ్రీను, బోడ వాల్య, గణేశ్, సుమన్,బాలు, సూక్య, రమేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు 2025 జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



జిల్లాలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ,గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతివారం నిర్వహించే ప్రజావాణికార్యక్రమంను ,తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధా విధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం నిర్వహించే ప్రజా వాణికార్యక్రమానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని కలెక్టర్ సూచించారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరేస్తాం

– బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం,చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండా గ్రామ పంచాయితీకి చెందిన 30కుటుంబాలు పాల్తీయ శశీందర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి,గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులను సిద్ధం చేయడానికి సమగ్ర కార్యాచరణతో మండల స్టీరింగ్ కమిటీ పనిచేస్తుందని, కార్యకర్తలందరూ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు సిద్ధంగా ఉండాలని,గత ప్రభుత్వ బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టి ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,అచ్చ దయాకర్, తాళ్లపెల్లి రాము, కొంకిస విఘ్నేష్, జూలూరి మనీష్ ,బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు అందరి పై ఉండాలి చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగులో దుర్గామాత ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరి మీద ఉండాలి. సమాజంలో శాంతి, ఐకమత్యం నెలకొని, ప్రతి ఇంటిలో సుఖశాంతులు వెల్లివిరియాలి అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు మంగయ్య, స్వేచ్ఛా రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, వినోద్ గౌడ్, రాంప్రసాద్, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పించవద్దు సీఐ సంతోష్




ఆత్మకూర్ అక్టోబర్ 04,(తెలంగాణ పత్రిక):

త్వరలో జరగనున్న స్థానిక ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు సిఐ సంతోష్ హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో నలుగురు రౌడీషీటర్‌లను సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు అనంతరం వారిని బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో చట్టాన్ని ఉల్లంఘించి అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవ న్నారు. ఎన్నికల కోడ్ నియమ నిబంధనలను ఉల్లంఘించిన ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసిన రాజకీయ నేరాలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఎవరైనా చట్టానికి అతీథులు కారని శాంతి భద్రతలను కాపాడడానికి ముందస్తు చర్యలు చేపట్టామని సీఐ తెలిపారు.

# జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

– భద్రాచలం ఏఎస్పీ,విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్‌గ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం, బత్తినపల్లి మరియు రామచంద్రాపురం గ్రామాలను భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు. సిఆర్పిఎఫ్, 141బిన్, కంపెనీ కమాండర్ సెబాస్టియన్, చర్ల సీఐరాజువర్మ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఈ మూడు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 120 కుటుంబాలను సందర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మూడు గ్రామాల ప్రజలకు ఇన్నాల్, కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ, మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందు



బాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా నే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరి స్తే, అట్టి వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొన బడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందు కొచ్చిన ఇన్నాల్, కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# మోదీ సాహసోపేత నిర్ణయాలతో సురక్షితంగా దేశం

– కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడానికి ప్రజలు సిద్ధం
– స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుస్తాం
– బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

పెద్దపల్లి నియోజకవర్గం అక్టోబర్ 04 తెలంగాణ పత్రిక

భారతువైపు శత్రుదేశాలు కన్నెత్తి చూడటానికే భయపడేలా చేసిన దేశప్రధాని నరేంద్రమోదీ చేతుల్లో దేశం సురక్షితంగా ఉందని మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే దేశాన్ని బలమైనశక్తిగా నిలబెట్టాయని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఉద్ఘాటించారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లాలో అత్యధిక సర్పంచి, ఎంపిటీసీ, జడ్పిటీసి స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి



తప్పదని తెలిసే హడావుడిగా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, మహిళలు, యువతను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని విమర్శించారు. యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని, అక్రమకేసులు పెట్టి బిజెపి కార్యకర్తలను జైళ్ళకు పంపుతున్నారని ఆగ్రహించారు. చర్యకు ప్రతిచర్య తప్పదని స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావుపై నేరుగా మాటలదాడి చేశారు. బిసిలపై కపటప్రేమను కురిపించి రిజర్వేషన్ల అంశానికి ఎగనామ పెట్టారని, బిసిల నుండి వచ్చే ప్రతిఘటనను తప్పించుకోవడానికే పార్టీలో బిసిల రిజర్వేషన్ల నాటకానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. పార్టీలో గ్రూపులు, వర్గాలకు తావులేదని,కష్టపడ్డ వారికి, గెలుపు గుర్రాలకు టికెట్ దక్కుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో కమలం జెండాను ఎగుర వేయబోతున్నామన్న వారు ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు దగ్గరుండి ప్రచారం చేస్తారని తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు మీస అర్జునరావు, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్, నల్లా మనోహరరెడ్డి, గంటల రమణారెడ్డి, మేరుగు హనుమంతు గౌడ్, శిలారపు పర్వతాలు,పల్లె సదానందం,పర్శ సమ్మయ్య, కడారి అశోక్ రావు, కోమల్ల మహేష్, కన్నం అంజయ్య, గుర్రాల వీరేశం, అమరగాని ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం ఎంతో పవిత్రమైనది-అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక )

పాత పాల్వంచ సాయిబాబా దేవాలయంలో పుణ్యస్థితి పూజలుఅన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నదానం ఎంతో పవిత్రమైనదని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. పాత పాల్వంచలోని శ్రీషిరిడి సాయిబాబా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో, నిర్వహిస్తున్న, సాయిబాబా 107వ పుణ్యస్థితి (సమాధి) పూజోత్సవాల్లో, భాగంగా శనివారం సుమారు,1000 మంది భక్తులకు మహా అన్నదానం,నిర్వహించారు. పూజారి,దాసోజు సతీష్ ఆచార్యులు, ఆధ్వర్యంలో,షిరిడి సాయిబాబాకు అఖండ దీపారాధన, ఉద్వాసన,ధుని పూజలులి నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న, కొత్వాల,మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుందన్నారు.,సాయిబాబా, కు



అన్నదానం ఎంతో ఇష్టమని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తల మండలి వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,గంధ మల్ల రాజయ్య,పాశం నాసరయ్య, గూడపాటి నాగేశ్వరరావు, ముదిగొండ శ్రీనివాసరావు,బొట్టు రమేష్,చింతలచెరువు,జనార్ధన రెడ్డి,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న,వై వెంకటేశ్వరరావు, లోగాని,సత్యనారాయణ,దోప్పలపూడి వెంకటేశ్వరరావు,పాశం నరసింహారావు,పాశం గోపాలరావు పెద్దింటి రాంబాబు,మహేందర్,



ఉట్కూరి శ్రీను,వంగ రమేష్,రౌతు మల్లేష్,బర్ల అన్వేష్,శంకర్ రెడ్డి, అమృతవల్లి శైలజ,ముత్యాల కృష్ణవేణి,వరలక్ష్మి,కృష్ణకుమారి, పార్వతమ్మ,ఆకుల కృష్ణవేణి, సునీత,జ్యోతి,విజయలక్ష్మి, శివరంజని,సావిత్రమ్మ,గీత,సంధ్య, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలో ప్రజా సౌకర్యాల కొరత

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి జితేందర్, అక్టోబర్04:

మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల కేంద్రం ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు లేక పడుతున్న ఇబ్బందులు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. ప్రతి మంగళవారం వారసంతతో పాటు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే వేలాది మంది ప్రజలకు మరుగుదొడ్లు లేకపోవడం తీవ్ర అసౌకర్యాన్ని కలిగి స్తోంది. దీనిపై స్థానిక ప్రజా సంఘాలు, యువజన సంఘాల నుండి కూడా విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. సమస్యకు కారణాలు, పరిష్కార మార్గాలు ఈ సమస్యకు ప్రధాన కారణం గత కొన్ని సంవత్స రాలుగా ప్రజా సౌకర్యాల కల్పనపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించక పోవడమే. గతంలో అక్కడక్కడా ఉన్న తాత్కాలిక మరుగు దొడ్లు కూడా నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారాయి. ఈ నేపథ్యంలో, స్థానిక ప్రజల డిమాండ్లను వెంటనే పరిగణనలోకి తీసుకుని,ఈ క్రింది చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు: నిధుల కేటాయింపు: మండల పరిషత్ లేదా గ్రామ పంచాయతీ నిధుల నుండి పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి.



అవసరమైతే, స్వచ్ఛ భారత్ మిషన్ లేదా ఇతర ప్రభుత్వ పథకాల కింద నిధులు తెచ్చేందుకు ప్రయత్నించాలి. స్థలాల గుర్తింపు: జన్నారం బస్టాండ్, కవ్వాల్ పాయింట్ (అంబేద్కర్ విగ్రహం), మరియు ధర్మారం చౌరస్తా వంటి రద్దీ ప్రదేశాలలో నిర్మాణం కోసం తగిన స్థలాలను గుర్తించాలి. పర్యవేక్షణ: నిర్మించిన తర్వాత వాటిని క్రమం తప్పకుండా శుభ్రం చేయడానికి, నిర్వహణ చేయడానికి ఒక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అధికారుల స్పందన కోసం ఎదురుచూపు ఈ సమస్య పై మండల స్థాయి అధికారులు లేదా ప్రజాప్రతినిధుల నుండి ఇంతవరకు ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రజల డిమాండ్‌పై వారు ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీని పై వెంటనే దృష్టి సారించి, సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయం జెండా ఎగురవేయాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్

ముస్తాబాద్ అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్తాబాద్ మండల పరిషత్ మీద కాషాయం జెండా ఎగురవేయాలని గెలుపు దిశగా కార్యకర్తలు పనిచేయాలని మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అన్నారు.ముస్తాబాద్ లోని ఏఎంఆర్ గార్డెన్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రభారీలు మరియు భూత్ అధ్యక్షులు,పై స్థాయి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల నియమావళి అభ్యర్థుల యొక్క జాబితా



రిజర్వేషన్ల పరిశీలన ఎన్నికలకు సంసిద్ధం చేసే దిశగా చర్చించడం జరిగిందని అన్నారు.ఈసారి భారతీయ జనతా పార్టీ అన్ని సీట్లలో పోటీ చేసి గెలుపు దిశగా ముందుకు వెళుతుందని,కేంద్ర నిధుల ద్వారా గ్రామాల్లో జరిగిన అభివృద్ధే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభారి దేవసాని కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బుచ్చెల్లి మహేశ్వరి, చిట్టినేని శ్రీనివాసరావు మీసా శంకర్,సరదాని నందం,కామటిగారి పద్మ,బెదుర ప్రశాంత్ కాసోడి రమేష్,చీకోటి మహేష్,కరెడ్ల రమేష్ రెడ్డి,కస్తూరి కార్తీక్ రెడ్డి,వరి వెంకటేష్,కోల కృష్ణ,నాంపల్లి కనకయ్య,శక్తి కేంద్ర ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమ స్ఫూర్తిగా కల్వకుంట్ల కవిత ఆ దారిలోనే గుంజపడుగు హరిప్రసాద్

- టీఆర్ఎస్ ఉద్యమ సైనికుడు, నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నాయకుడు ఇప్పుడు జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు

కరీంనగర్, అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఉద్యమ వీరుడు, టీఆర్ఎస్ పార్టీకి నిబద్ధతతో సేవలందిస్తున్న ప్రముఖ నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ తాజాగా తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్వయంగా అందజేశారు. హరిప్రసాద్ మాట్లాడుతూ, "బీసీ సమాజానికి రాజకీయాధికారాన్ని అందించా లన్న కల్వకుంట్ల కవిత స్ఫూర్తితోనే జాగృతిలో చేరాను. తెలంగాణ జాగృతి వేదిక ద్వారా బీసీల చైతన్యానికి, తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి కృషి చేస్తాను" అన్నారు. తెలంగాణ ఉద్యమ సైనికుడిగా పునాది 2009 డిసెంబర్ 29న తెలంగాణ భవన్ హైదరాబాదులో కేసీఆర్ సాక్షిగా ప్రజారాజ్యం పార్టీకి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీలో చేరిన హరిప్రసాద్ , తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రాస్తారోకోలు, బంద్‌లు, రైల్ రోకోలు, నిరాహార దీక్షలు, ధర్నాల్లో పాల్గొని ఉద్యమ సైనికుడిగా పేరు తెచ్చుకున్నారు.



ఈటల రాజేందర్, కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఈద శంకర్‌రెడ్డి, సర్దార్ రవీందర్ సింగ్, నారదాసు లక్ష్మణరావు వంటి నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేసి, కరీంనగర్ జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషించారు. మీడియా సెల్ నుండి నాయకత్వ స్థాయికి టీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా మీడియా సెల్ ఇంచార్జ్, అనంతరం జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, పార్టీ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేర్చడంలో ముందున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా పార్టీ ఆలోచనలను ప్రజలకు చేరవేస్తున్నారు. నాయీబ్రాహ్మణ సమాజానికి అంకిత సేవలు నాయీబ్రాహ్మణ కులానికి చెందిన హరిప్రసాద్ , కరీంనగర్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నగర ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా, జేఏసి జిల్లా అధ్యక్షుడిగా, నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కీలక సేవలు అందించారు. తెలంగాణ స్థాయిలో వివిధ నాయీబ్రాహ్మణ సంఘాలను ఏకం చేస్తూ "తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక"ను స్థాపించి, ప్రస్తుతం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బీసీ హక్కుల సాధనలో చురుకైన పాత్ర బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి గుంజపడుగు హరిప్రసాద్ అనేక బీసీ ఉద్యమాలను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ "బీసీల రాజకీయాధి కారాన్ని సాధించాలన్న కల్వకుంట్ల కవిత సంకల్పం నాకు స్ఫూర్తి. జాగృతి వేదిక ద్వారా బీసీల చైతన్యాన్ని, తెలంగాణ సంస్కృతిని బలోపేతం చేస్తాను" అన్నారు. తెలంగాణ జాగృతితో కొత్త ఉత్సాహం జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన హరిప్రసాద్ తెలంగాణ సంస్కృతి, భాష, జాతి గౌరవాన్ని ప్రజల్లో నాటే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. "జాగృతి ద్వారా తెలంగాణ యువతలో ఉద్యమ ఆత్మను, బీసీలలో స్వాభిమానాన్ని నింపడం నా ప్రధాన ధ్యేయం" అని ఆయన తెలిపారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు





- అలరించిన కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 4 ( తెలంగాణ పత్రిక )

ఉప్పల్ మినీ శిల్పారామంలో సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా శనివారం కుమారి శివాని వాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, బ్రహ్మాంజలి, జతిస్వరం, తాండవ నృత్యకారి, శ్రీ లలిత హారతి, శివాష్టకం, గరుడ గమన, శ్యామలే మీనాక్షి, శ్రీమాన్ నారాయణ, అంతయు నీవే, మూషిక వాహన, జగడపు, పలుకే బంగారమాయెనా అంశాలను శ్రీ వర్షిణి, శ్రీకరీ, సప్నా, రాధా, వైష్ణవి, రేవతి , పర్ణిక, ఉద్విత, కావ్య, వెన్నెల, వర్ష, ప్రణయ, శరణ్య, సేజల్ , దేవంశీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక)

స్వచ్ఛత హీ సేవ 2025-26 కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పై ప్లాస్టిక్ చెరువులోని బతుకమ్మలు వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది తో కలిసి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కమిషనర్ వెంకటేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు సిబ్బంది తో కలిసి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ వద్దకు వచ్చే మున్సిపల్ ఆటో రిక్షాలకు మీ ఇండ్లలో



వెళ్లే తడి పొడి చెత్తను వేరు చేసి మా సానిటేషన్ సిబ్బందికి అందించి స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దడానికి మీ వంతు సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లింగయ్య ,రెవిన్యూ ఆఫీసర్ మనోహర్,వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,సానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 4, తెలంగాణ పత్రిక

మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్నదానం కార్యక్రామాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం దేవాలయ చైర్మెన్ పొలిశెట్టి శ్రీనివాసరావు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత ప్రతి శనివారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎందరో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి సహకరించడం సంతోషకరమని అన్నారు. ఇలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలంలోని చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన కోడిగాటి మల్లేష్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. చుక్కపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 3,000వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడ జరిగింది. ఈ కార్యక్రమం చుక్కపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ కొండా మల్లా రెడ్డి, చుక్కపూర్ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కాలూరి మలేష్, మలేష్, కృష్ణ, బాలేష్,కోడిగాటి మలేష్, కోడిగంటి వెంకటయ్య వీరేష్, దశరథ్, రాములు తదితరులు ఉన్నారు.

# లోయపల్లి గ్రామంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- వివిధ రూపాల్లో అమ్మవారి దర్శనం
- విశేష పూజలు అందుకున్న దుర్గామాత



మంచాల అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక):-

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లోయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కమిటీ సభ్యులు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దుర్గా దేవి అలంకరించుకున్న బంగారు ముక్కు పుడక 2గ్రాములను లక్కీ డ్రా లో బైరు సహస్ర తండ్రి నాగరాజు దక్కించుకున్నారు. అలాగే అమ్మ వారి పట్టు వస్త్రాలను బండి సత్తయ్య తండ్రి నరసింహ 1లక్ష 75 వేల రూపాయల కు,అమ్మ వారి వెండి కలశం బీమగోని వెంకటేష్ 83 వేల రూపాయలకు హోరాహోరీగా సాగిన బహిరంగ వేలం పాటలో చేజిక్కించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

- అక్రమంగా మధ్యాన్ని తరలిస్తే చర్యలు తప్పవు



ఆత్మకూర్ : అక్టోబర్ 04, (తెలంగాణ పత్రిక):

అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిల్లను నిల్వచేసి బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్న సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. సిఐ సంతోష్ కథనం ప్రకారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పాండవుల రఘు తన కిరాణం షాప్ లో అక్రమంగా నిలువ చేసిన మద్యాన్ని విక్రయిస్తుండగా అరెస్టు చేసి సుమారు 8400 విలువగల పలు మద్యం బాటిల్ను స్వాధీనం చేసుకొని నిందితుడు రఘు పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో మద్యం నిలువ చేసిన విక్రయాలు జరిపిన కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన మట్టా దయానంద్

సత్తుపల్లి, అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో శనివారం జరిగిన కీర్తిశేషులు తాటిచర్ల సాయి కిరణ్ దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పమ్మి పుష్పావతి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు , సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

**– మద్యం స్వాధీనం ఎస్ఐ సృజన**

అక్టోబర్ 04, (తెలంగాణ పత్రిక)




మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాపు పై శుక్రవారం రాత్రి ఎస్ఐ సృజన ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన మాట్లాడుతూ మండలంలో ని శంకాపూర్ లో 45.25 నర్సంపల్లి లో 2.8,జప్తి శివనూర్ లో 4.77 లీటర్ల మొత్తం మూడు గ్రామాలలో బెల్ట్ షాప్‌ల వద్ద నుంచి సుమారు 57.55 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమవాళిని ప్రతి ఒక్కరు లోబడి ఉండాలన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినట్లయితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించడంతోపాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎవరిని ఉపేక్షించేది ఉండదని చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## అమ్మవారు నిమర్జనంకి బయల్దేరుతున్న సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఘనంగా వీడ్కోలు పలికిన

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ**





కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, పాల్వంచ పట్టణం గోడబొక్కల వద్ద నవరాత్రులు కొలువై పూజలందుకొని నిమర్జనం కి బయలుదేరుతున్న సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఘనంగా వీడ్కోలు పలికిన ఏడవల్లి ఈ కార్యక్రమములో పెద్ద సత్యం, యమ్మన భాను తేజ, మధు, చిన్న సత్తి, శ్రీను, రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన కృష్ణకాంత్ యాదవ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 4



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను మండల యాదవ సంఘం అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు ముందుగా గత కొద్దిరోజుల క్రితం పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ యాదవ్ వల్ల అమ్మ మరణించగా నేడు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు అనంతరం అదే గ్రామానికి చెందిన అగ్రరాం దేవయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబన్నీ పరామర్శించి మనో ధైర్యం కల్పించి 25కిలోల బియ్యంను కృష్ణ కాంత్ యాదవ్ అందించారు ఇట్టి కార్యక్రమంలో ఎలుక రాజు యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ శ్రవణ్ యాదవ్ మరవేని మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న నందారం నరసింహ గౌడ్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి లోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దర్శించారు. భక్తులతో కలిసి అమ్మ వారి దర్శనం చేసి, అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ భక్తి, శ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నందారం శ్రీనివాస్ గౌడ్, స్థానిక కాళీవాసులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పకృతి వనం వల్ల ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

శివంపేట తెలంగాణ పత్రిక 04





సమస్యను పరిష్కరించిన తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ శివంపేట మండల కేంద్రంలో దుర్గ భవాని నగర్ ప్రకృతి వనం చాలా ఇబ్బందికరంగా మారింది అక్కడ ఉన్న చెట్లపై కోతులు కూర్చుని చిన్నపిల్లలను కరవడం చాలా ప్రమాదకరంగా మారింది కోతుల వల్ల చాలా భయంభ్రాంతులకు గురవుతున్నామని కాలనీవాసులు ఇబ్బందికరంగా ఉన్న ప్రకృతి వనం సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీ వద్ద వచ్చి సెక్యూరిటీ రమాదేవికి విన్నపించారు రాత్రి వేళలో అక్కడ నుండి వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా భయంగా ఉందని కాలనీవాసులు తెలిపారు వెంటనే కాలనీ వాసులతో గ్రామ పంచాయతీ సెక్రటరీ వచ్చి ప్రకృతి మనం వెంటనే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ వంజరి కొండల్ కోవూరి వెంకటేష్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయనిది పథకం పేద ప్రజలకు వరం

**– టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

ఆదిభట్ల మున్సిపాలిటీ అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక):-





సీఎం సహాయనిది పథకం పేద ప్రజలకు వరం లాంటిదని టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు.శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన ఆబేద్ బేగం 60 వేల రూపాయలు,మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర దశరథ 60వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందన్నారు. అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయ పడుతుందని అన్నారు.ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు

**– జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

సంగారెడ్డి అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయ భవన సముదాయంలో ప్రత్యేక సహాయక కేంద్రం (హెల్ప్ లైన్) ఏర్పాటు చేయబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ఎజిల్లా ప్రజా పరిషత్ (జెడ్ పీ టీ సీ), మండల ప్రజా పరిషత్ (ఎం పీ టీ సీ), ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ మరియు ఇతర ఎన్నికల సంబంధిత విషయాలపై సమాచారం, ఫిర్యాదులు, దరఖాస్తుల స్వీకరణ కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ద్వారా 24/7 సహాయక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రస్తుతం అమలులో ఉందని, ఉల్లంఘనకు సంబంధించిన వివరాలు పై నంబర్ ద్వారా తెలియజేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఎన్నికల నిర్వహణ, ఫిర్యాదులు, సమాచారానికి సంబంధించి, సహాయక కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# ఘనంగా దుర్గమాత నిమ్మజనం వేడుకలు





శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 4.

దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్, శేరిలింగంపల్లిలోని తారానగర్, కొండాపూర్ మరియు వివిధ కాలనీలలో నిర్వహించిన దుర్గామాత ఊరేగింపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. శేరిలింగంపల్లి డివిజన్‌లో వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన, దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సిసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పరామర్శ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 04:



సిపిఎం నాయకులు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాణొత్ బాలాజీ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమల కుటుంబాన్ని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పరామర్శించారు. ఈ మధ్యకాలంలో వారి కుమారుడు శ్యామ్ లాల్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాని కలసి ఓదార్పునిచ్చారు. చిన్న వయసులోనే శ్యామ్ చనిపోవడం అత్యంత భాధకారం అని ధైర్యంగా ఉండాలని ధైర్యనిచ్చారు. బాలాజీ కుటుంబం సిపిఎం పార్టీలో నిబద్ధత కల్గిన నాయకుడిగా, దంపతులు ఇద్దరు పార్టీలో పనిచేస్తున్న కుటుంబంలో ఇలా జరగడం దురదృష్టం అని తెలిపారు.బాలాజీ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఎస్.ఎఫ్.ఐ.రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి దోంతబోయిన నాగేశ్వరరావు, సిపిఎం మండల నాయకులు ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, రేగళ్ళ తిరుమల రావు, వేణు తదితరులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి..!

**-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి..!**

**రాయికల్ అక్టోబర్ 4 ( తెలంగాణ ప్రతిక):**

మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా.రాయికల్ పట్టణంలో ముఖ్య కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు.రాయికల్ మండలంలోని 14 ఎంపిటిసి స్థానాల్లో అత్యధిక మెజార్టీ సాధించి ఎంపిపి పీఠం కైవసంతో పాటు,జడ్పిటిసి సైతం కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు.నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో



కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తుందన్నారు.కార్యకర్తలు అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్,కోడిపెల్లి ఆంజనేయులు,బొద్దం అంజిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్,సంతోష్,రాజేందర్ సాగర్,రామ్ రెడ్డి,తిరుపతి,రమేష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఓటు మాకే అంటున్న ఆదివాసి సంఘాల నాయకులు

**గుండాల అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక.**

గుండాల మండల కేంద్రంలో యాపలగడ్డ పగిడిద్దరాజు గద్దెల ఆవరణంలో జరిగిన ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, తుడుందెబ్బ దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ,గుండాల జడ్పీటీసీ స్థానం గుండాలలో 95 శాతం ఆదివాసి జనాభా ఉన్న ఏజెన్సీలో ప్రాంతంలో ప్రధాన పార్టీలు స్థానికేతర సభ్యులను కేటాయిస్తే ఆదివాసీల ఆగ్రహాని చెవిచూడాల్సిందేనని,ఆదివాసి సంఘాల ఐక్యమత్యంతో గిరిజనేతర రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక జడ్పిటిసి ఎన్నికల్లో బరిలోకి రావడం జరుగుతుందని స్పష్టం చేశారు, ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమైనటువంటి గుండాల ఏజెన్సీ



ప్రాంతంలో గిరిజన నేతలరలకు ప్రధాన పార్టీలు పట్టం కట్టి గుండాలలో ఉన్న నిధులు నిక్షేపాలు దోచుకునే వైపే ప్రయాణం చేస్తున్నాయన్నారు,1976లో దొడ్డిదారిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు చేసిన ద్రోహం ఎన్నటికీ ఆదివాసి సమాజం మర్చిపోలేదని ఆ ద్రోహాన్ని ఆదివాసులు 50 సంవత్సరాలుగా అనుభవిస్తూనే ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు, గత ప్రభుత్వంలో భారత రాష్ట్ర సమితి( బీఆర్ఎస్) పరిపాలనలో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో హరితహారం పేరుతో ఆదివాసుల పోడు భూముల్ని స్వాధీన పరుచుకొని ఆదివాసి ప్రజల్ని మోసం చేసిందని ఏజెన్సీ డీఎస్సీ లేకుంట నిరుద్యోగులను మోసం చేసిందని, జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపలేదని, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా జీవో నెంబర్ 3 అంశంపై మాట్లాడలేదని,1/70 చట్ట సవరణ అని గతంలో బి.ఆర్.ఎస్ నాయకులు అసెంబ్లీలో మాట్లాడితే గిరిజన శాసనసభ సభ్యులు పక్కనుండి బల్ల గుద్దేరే తప్ప దాని విమర్శించలేరు, ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఇలాంటి గిరిజనేతర రాజకీయ పార్టీలకు ఓటు తోటే బుద్ధి చెబుతామని ఆదివాసి సంఘాలు గిరిజనేతర పార్టీలని హెచ్చరిస్తూ, ఆదివాసి సమాజం స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానికతను కాపాడుకోవడానికి భాగ్యస్వాములై రావాలని స్థానిక ఆదివాసినే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పెండకట్ల మహేందర్, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి ఊకే రామకృష్ణ,మోకాళ్ళ కన్నయ్య, వజ్జ ఎర్రయ్య, జేఏసీ కన్వీనర్ పెండకట్ల నాగరాజు, అరేం సందీప్, జబ్బ, సుదర్శన్, గోగ్గేలా సుధాకర్,పూనేం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**-పాల్వంచ మండలంలో కొత్వాల విస్తృతపర్యటన**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం వలనే సాధ్యం అవుతుందనీ,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాల్వంచ మండలంలోని పలు గ్రామాలలో శనివారం కొత్వాల,తో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా



జగన్నాధపురం, నాగారం గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో,కొత్వాల, మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రజా సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు,చేపడుతున్నదన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు జడ్పీటీసీ , ఎంపీటీసీ , సర్పంచ్ ల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని,కొత్వాల, అన్నారు. ఈ,కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ధర్మసోత్ ఉపేందర్, కొండం పుల్లయ్య, పెండ్లి రామిరెడ్డి, బాదర్ల నాగేశ్వరరావు, బానోత్ బాలాజీ, కామాచారి, బ్రహ్మాచారి, కుమార్, నాగారం కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి వాతావరణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**-అన్నప్రసాదంలో పాల్గొన్న కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి**

**పటాన్‌చెరు నియోజకవర్గ అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక**

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భరత్‌నగర్ కాలనీలో శనివారం భక్తిపూర్వకంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, భోజన ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ




మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనను ఘనంగా సత్కరించి, తమ కాలనీలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాలపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రులు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక. సమాజంలో ఐక్యత, సాత్వికతకు ప్రతిరూపమైన ఈ ఉత్సవాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, బాలె ప్రవీణ్, బైస కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తి సాంస్కృతిక వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# జీవో నెం.7 ను తక్షణమే అమలు చేయాలి

**పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నర్సింగ్ విద్యలో న్యాయం చేయండి.**

**తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్.**

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం,**

**అక్టోబర్ 4 ఖమ్మం బ్యూరో న్యూస్ (తెలంగాణ పత్రిక)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 2021 జీవో నెంబర్ 7. ను తక్షణమే పూర్తిగా అమలు చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ టి ఎస్ఎస్ఏ డిమాండ్ చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం, పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నర్సింగ్, పారామెడికల్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటాలో చేరిన వారికి కన్వీనర్ కోటా ఫీజు రేట్లకే స్కాలర్‌షిప్, పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయం ఇప్పటికీ అమల్లోకి రాకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని టిఎస్ఎస్ఏ ఆవేదన వ్యక్తం చేసింది.



టిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం మాట్లాడుతూ.. జీవో నెంబర్ 7 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది పైగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నర్సింగ్, పారామెడికల్ విద్యలో లబ్ధి పొందాలి. కానీ ఇప్పటికీ ఆ ఉత్తర్వు అమలు కాలేదు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 7ను మళ్లీ అమలు చేసి, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దామాల సత్యం జీవో నెంబర్ 7 ను అమలు చేసి

నర్సింగ్ విద్య అంటే కేవలం ఉద్యోగం కాదు ం అది సేవ. పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ రంగంలోకి రావడం వలన సమాజంలో ఆరోగ్య సేవల స్థాయి పెరుగుతుంది. ప్రభుత్వం ఈ విద్యార్థులకు సహాయం చేయడం ద్వారా ఆరోగ్య రంగానికి సమాజానికి గొప్ప మేలు చేస్తుంద తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థి సంఘాలను సామాజిక సంస్థలను ఈ డిమాండ్‌కి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో నెంబర్ 7ని అమలు చేసి పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు నర్సింగ్ విద్యలో న్యాయం చేయాలని విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి అక్టోబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

హైదరాబాదులోని తన నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావును సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు మరియు ఎమ్మెల్యేతో సహా శనివారం నాడు కలిశారు. ఈ సందర్భంగా వారు హరీష్ రావుకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు. దసరా పర్వదినం సందర్భంగా మంత్రిని కలిసి మర్యాదపూర్వకంగా అలై బలై తీసుకొని రావడం జరిగినది.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**-సంతోషంగా ఆడి పాడిన మహిళలు..**



**కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 4**

పూలను పూజించి,పకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ,తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ వేడుకలను జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని 18 గ్రామాల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. శనివారం ఉదయం నుంచే ఆడబిడ్డల సందడి మొదలైంది.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం ప్రముఖ కూడళ్ల వద్దకు చేర్చి ఆడిపాడగా,ఊరారా జాతర సాగింది.ఊర చెరువుల వద్ద విద్యుత్ బల్బులను ఏర్పాటుచేసి,పలు గ్రామాల్లో డీజే లను ఆయా గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు,కార్యదర్శిలు, మహిళలకు,ప్రజలకు ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లను చేశారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా పనులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట లో బిజెపి నాయకుల కీలక సమావేశం

**ఇల్లంతకుంట, అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల కోసం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ ముఖ్య అతిథులుగా బిజెపి కరీంనగర్ జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ , సంఘ నరేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండలంలో జడ్పిటిసి మరియు మెజారిటీ ఎంపీటీసీ స్థానాలను బిజెపి సొంతం చేసుకుంటుందని తెలిపారు. కేంద్ర పథకాలు మరియు నరేంద్ర మోడీ గారి పాలనతో ప్రజలు బిజెపి వైపుకి మొగ్గు చూపుతున్నారని చెప్పారు. మండలంలోని గ్రామాల కోసం కేంద్రం ద్వారా బోర్ బావులు, సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్లు, హైమాక్స్ లైట్లు, కుల సంఘాలకు నిధులు సమకూర్చారని వివరించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని పథకాల వల్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ పై ప్రజల విశ్వాసం తగ్గిందని చెప్పారు. గ్రామాల్లో బిజెపి నాయకులు ఎన్నికల్లో విజయ సాధించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని గుజ్జ శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల, జిల్లా స్థాయి బిజెపి నాయకులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**ముస్తాబాద్ అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక)**



ముస్తాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐతమ్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నరసయ్య,ఏఎంసీ డైరెక్టర్ క్యారం రాజు,సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ దేవి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వంగమోహన్ రెడ్డి,ఉప సర్పంచ్,సీనియర్ నాయకులు పెండ్యాల నారాయణ,కమ్మరి శ్రీనివాస్,క్యారం రామచంద్రం,మైదంపల్లి హనుమంతరావు,పల్లపు రమేష్,ఎండి అక్రమ్,పిర్ మమ్మద్,గంత సాయికుమార్,చిగురు రాములు,సిత్తరి రవి,బంటు నవీన్,మాదాసు రౌగిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి జీవర్వబి శిఖర ప్రతిష్ట .



గుండాల అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక.

గుండాల గ్రామంలో ఉన్న శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో జీవర్వబి శిఖర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా గ్రామ ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించబడింది. భక్తులు భక్తి శ్రద్ధలతో పల్లకిలో అమ్మవారిని ఊరేగించగా, మంగళ వాద్యాలు, మహిళా భజన బృందాల నృత్యాలు ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి.

## ఎంపిటిసి రేస్ లో యువకుడు.. మురళి

అక్టోబర్ 4 రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)



రఘునాధపాలెం మండలం శివాయిగూడెం గ్రామానికి చెందిన యువకుడు గార్లపాటి మురళి గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎంతో చురుకుగా తనదైన శైలిలో పార్టీ గెలుపు కోసం శ్రమిస్తూ ఒక సాధారణ కార్యకర్త నుండి వార్డ్ మెంబర్ స్థాయికి చేరుకున్నాడు తను కార్యకర్తగా ఉన్నప్పుడే అటు ప్రజలకు ఇటు పార్టీకి తన వంతు సహాయం చేస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు అంతే కాకుండా పార్టీ కోసం అధికార పార్టీలో ఉన్నటువంటి పువ్వాడ పువ్వాడ అజయ్ కుమార్ ని ఎదిరించి మూడు నెలలు జైలుకు వెళ్లడం గమనార్కం ఇప్పుడు ప్రస్తుతం జరుగుతున్న ఎంపీటీసీ నియమకాలలో ఎస్సీ నియోజకవర్గానికి సీట్లు కేటాయించగా తాను కూడా బరిలో నిలుస్తున్నట్టుగా తెలిపాడు ఈ సందర్భంగా శివాయిగూడెం గ్రామస్తులు మాట్లాడుతూ మాకు ఎప్పుడు వెన్నంటే ఉంటూ తనదైన శైలిలో సలహాలు సూచనలు ఇస్తూ ఎప్పుడూ నేనున్నానన్న ధైర్యం ఇస్తూ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా మాకు మురళి చాలా సుపరిచితుడే అని వారి మన్ననలను పొందాడు ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎంపీటీసీ సీటును మురళీకి కేటాయిస్తే తప్పకుండా మేము గెలిపిస్తామని నమ్మకంగా హామీ ఇస్తున్నారు.

## దుర్గాదేవి నిమజ్జనం కార్యక్రమంను పరిశీలించిన

-పోలీస్ ఉన్నతాధికారులు

అక్టోబర్ 4 ఖమ్మం బ్యూరో న్యూస్ (తెలంగాణ పత్రిక)



ఖమ్మం మున్నేరు దుర్గాదేవి విగ్రహాల నిమజ్జన వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోని కాల్వ వోడ్డు నిమజ్జన ఘాట్ ను సందర్శించి పరిస్థితులను సమీక్షిస్తున్న అడిషనల్ డీసీపీ లా-అర్డర్ ప్రసాదరావు. అదేవిదంగా నిమజ్జన ఏర్పాట్లు బందోబస్తును పరిశీలించి ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నారు నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పోలీసు పహారా పెంచి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు.

కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి నివాళులు అర్పించిన

-రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులు

అక్టోబర్ 4 రఘునాథపాలెం మండలం (తెలంగాణ పత్రిక)



రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీప్లా నాయక్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మన అందరి అభిమాన నాయకుడు మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీప్లా నాయక్, బండి నాగేశ్వరరావు, అరవికట్ల సుధీర్, లింగాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

ముస్తాబాద్ అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక)



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామం 2001 -2002 సంవత్సరానికి చెందిన పదోవ తరగతి మిత్రులు తమ తోటి మిత్రుడు సేవలాల్ తండా గ్రామానికి చెందిన కట్ట మహేందర్ కు కొన్ని రోజుల క్రితం బైక్ ఆక్సిడెంట్ కాగా ఆ విషయం తెలిసిన వెంటనే 20000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మిత్రునికి ధైర్యంగా ఉండాలని తెలిపారు. తోటి మిత్రులలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న ముందుండి ఒకరికి ఒకరం తోడుగా ఉంటున్నామని తెలిపారు.

# యాంకర్ చంద్రికకు అక్కినేని ప్రతిభా పురస్కారం

- మైత్రి ఫౌండేషన్ ఘన సన్మానం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన చంద్రిక యుగంధర్ ప్రముఖ టీవీ ఛానల్లో న్యూస్ రీడర్ (యాంకర్)గా విశిష్టమైన సేవలు అందిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్లోని త్యాగరాయ జ్ఞానసభలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు అక్కినేని విశిష్ట ప్రతిభా పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మండలానికి చెందిన మైత్రి



ఫౌండేషన్ సభ్యులు చంద్రికను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ ఆమెకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకొని గుమ్మడిదల పేరు మరింత గౌరవప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ సాగర్, మణికంఠ, ఉదయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం వర్ధంతి వాల్ పోస్టర్లు విడుదల

అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

జల్ జంగల్ జమీన్ పోరాటయోధుడు అమరజీవి కోమురం బీమ్ గారి 85 వర్ధంతి పురస్కరించుకొని ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని కొమురం భీం కాలనీలో కొమురం భీం మనవడు కుంర సోనేరావు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గార్లు ఈరోజు వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు జల్ జంగల్ జమీన్ కోసం స్వచ్ఛ సమన్వత్వం కోసం మా ఊళ్లో మా రాజ్యం కోసం నిరంతరం పోరాడి అమరత్వం పొందిన ఆదివాసుల అరద్ధుడు కుమురం భీం గారి 85 వ వర్ధంతి పురస్కరించుకొని ఈరోజు కొమురం భీం



కాలనీలో పోస్టర్లు ఆవిష్కరించి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ గారికి వేట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలాబాద్ గారికి మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు గోడం రేణుక గారికి ఉపాధ్యక్షురాలు ఉయిక ఇంద్ర గారికి కుంర



సోనేరావు గారు ఆవాన పత్రిక అందించి ఆవహనించడం జరిగింది అదేవిధంగా కొమురం భీం వర్ధంతి జోడేఘాట్లో వచ్చి నివాళులర్పించి ఈ కార్యక్రమాన్ని భాగస్వామి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కొమురం భీమ్ వర్ధంతి నిర్వాణ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# వాహనాల ట్యాక్స్ చెల్లించాలి

-సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు చేస్తాం

-జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 04, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సరుకు, ప్రయాణికులను చేరవేసే వాహనాలకు సంబంధించిన 4,419 గల వాహనాల యజమానులు పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్ ఒక ప్రకటనలో సూచించారు. ఆయా వాహనాలు రోడ్డు టాక్స్ కట్టకుండా వినియోగిస్తున్నారని తెలిపారు. సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో



11,425 వాహనాలు తిరుగుతున్నాయని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ లో 6,647, వేములవాడ డివిజన్ లో 4778 ఉన్నట్టు రికార్డ్ లో ఉందని పేర్కొన్నారు. ట్యాక్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 6 వ తేదీ సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

## పల్లె పకృతి వనం వల్ల కోతులతోఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

-సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి రమాదేవికి వినతి

శివంపేట/ తెలంగాణ పత్రిక 04

శివంపేట మండల కేంద్రంలో దుర్గ భవాని నగర్ ప్రకృతి వనం వల్ల కోతులతో చాలా ఇబ్బందికరంగా మారింది అని ప్రకృతి వనంలో ఉన్న చెట్లపై కోతులు కూర్చుని చిన్నపిల్లలను కరవడం ద్వారా చిన్నపిల్లలు ఇబ్బందికి



గురవుతున్నారన,ఇక్కడనే అంగన్వాడి కేంద్రం ఉండడంతో చిన్నపిల్లలు కోతుల వల్ల చాలా భయంభ్రాంతులకు గురవుతున్నారని అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను పంపాలంటే భయం వేస్తుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు .ఈ సమస్యను పరిష్కరింప చేయాలని గ్రామపంచాయతీ వద్దకు వచ్చి గ్రామ కార్యదర్శి రమాదేవికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ వంజరి కొండల్ కోపూరి వెంకటేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం రోడ్డుపై ఆవుల విన్యాసాలు

-వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న 'గో మాతలు'

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి జితేందర్, అక్టోబర్ 04:

జన్నారం ప్రధాన రహదారిపై పశువుల సంచారం ఒక పెద్ద సమస్యగా మారింది. 'గో మాతలు'గా పూజలందుకునే ఆవులు రోడ్డు మధ్యలో విశ్రాంతి తీసుకుంటూ, అడ్డదిడ్డంగా తిరుగుతూ వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇది కేవలం ఒక ట్రాఫిక్ సమస్యగా కాకుండా, ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాగ్రత్తలకే సగం జీవితం ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. వాహనదారులు తమ గమ్యస్థానానికి చేరుకోవాలంటే పశువుల 'మూడ్'ను బట్టి జాగ్రత్తగా వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు మధ్యలో హఠాత్తుగా అడ్డువచ్చిన పశువులను తప్పించబోయి ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగాయని, వాహనాలు ధ్వంసమయ్యాయని స్థానికులు



చెబుతున్నారు. పశువులను చూసి తప్పించుకునే క్రమంలో వెనుక నుంచి వస్తున్న వాహనాలు ఢీకొనే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. అధికారుల 'పశువుల' నిర్లక్ష్యం ఈ సమస్యపై స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, రోడ్డుపై పశువుల సంచారంపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. పశువుల యజమానులకు జరిమానా విధించడం, వాటిని



గోశాలలకు తరలించడం వంటి చర్యలు తీసుకుంటే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వారు సూచిస్తున్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం కావాలి పశువులను రోడ్లపై వదిలివేసే యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు, స్థానిక అధికారులు కలసి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే, భవిష్యత్తులో ఈ 'గో విన్యాసాల' వల్ల మరింత పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## "విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి"

- ఏఈ గంగాధర్.

సదాశివనగర్, అక్టోబర్4 (తెలంగాణ పత్రిక):

వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ గంగాధర్ సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలంబాట కార్యక్రమంలో భాగంగా సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల్లో అధికారులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వంగిపోయిన స్తంభాలను సరిచేసి చెడిపోయిన కెపాసిటర్లు బిగించారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేశారు. అనంతరం వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బందిలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ సత్తా చాటుదాం

**-సీపీఐ కార్యకర్తలను కంటికిరెప్పల కాపాడుకుంటాం.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.**

గుండాల అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్థానిక గుండాల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా గుండాలలో సిపిఐ ప్రజల పక్షాన ఉందని, గిరిజన ప్రాంతం అయినటువంటి గుండాలలో పోడు భూములకు పట్టాలిపించడంలో ఎనలేని కృషిచేసిన చరిత్ర సిపిఐ కి ఉందని, భారతదేశంలోనే 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని



కొనియాడారు, ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉండే ప్రతి సిపిఐ అభ్యర్థిని గెలిపించాలని గెలుపులో భాగంగా ప్రతి కార్యకర్త ఎన్నికలకు సంసిద్ధం అవ్వాలని కోరారు, డిసెంబర్ 26న ఖమ్మంలో పెద్ద ఎత్తున జరిగే శతజయంతి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు, సిపిఐ పార్టీ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీల నుంచి మోకాళ్ళ సమ్మయ్య (కుమార్ అన్న), ఎస్కే సాహెబ్ ఇరువురి సారథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 30 కుటుంబాలు జిల్లా కార్యదర్శి సాబీర్ పాష గారి చేతుల మీదుగా సిపిఐ లో చేరడం జరిగింది ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు వాగబోయిన రమేష్, కొమరం హనుమంతు, షాహిద్ శ్రీజీవాస్, ఎస్కే సమీర్ పచ్చల రామయ్య లక్ష్మయ్య దశరధి వినయ్ షబ్బీర్ హరీష్ ప్రణయ్ విక్రం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తర్నికల్ ఎంపిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించండి

**-కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసురాం నాయక్..**

తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి.



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ ఎంపిటిసి ఎస్టీలకు రిజర్వ్ కావడంతో తర్నికల్ తండాకు చెందిన వసురాం నాయక్ ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రకటించాలని అధిష్టానని కోరారు. గత 12 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంస్థలైన ఎన్ ఎస్ యూ ఐ,యువజన కాంగ్రెస్, ఎస్టీ సెల్ విభాగాలలో పనిచేస్తూ తర్మికల్ తాండ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ అనేక సందర్భాలలో పార్టీకి పట్టుకొమ్మల ఉంటూ నికార్సైన కార్యకర్తగా పనిచేశానని తనకు ఈసారి ఎంపిటిసి అభ్యర్థిగా విజయం సాధిస్తానని వసురాం నాయక్ అన్నారు. పార్టీ పెద్దలు అవకాశం ఇవ్వాలని కోరారు.

# అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 04

సారంగాపూర్ మండల కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించబడ్డాయి. "ఏమేమీ పువ్వొప్పునే గౌరమ్మ, ఏమేమీ కాయొప్పునే గౌరమ్మ" అనే పాటతో ప్రారంభమైన ఈ సంబరాలు, తొమ్మిది రోజుల పాటు మహిళల ఆధిపత్యంలో జరిగాయి. పెంబట్ల , కొనపూర్ గ్రామాల్లో బతుకమ్మ వద్ద పూజలు, నృత్యాలు, పాటలు నిర్వహించి, గ్రామస్తులు ఉత్సాహంగా సంబరాలు జరిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పల్లకిలు,



నవరత్నాలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ చక్రాలు వేసి, తెలంగాణ సాంస్కృతిక విలువలను ప్రతిబింబించారు. ఈ ఉత్సవం కేవలం ఒక ఆనంద కార్యక్రమం కాకుండా, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ఒక



ప్రాముఖ్యమైన సంస్కృతి అని, భవిష్యత్తులో ఈ ఉత్సవం మరింత ఘనంగా కొనసాగాలని, స్థానికులు చెప్పారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 4




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ శనివారం రోజున ఉదయం ఐదు గంటల సమయంలో కోలమద్ది గ్రామంలో భూపతి మధుసూదన్ తండ్రి గంగయ్య వయస్సు 34 అను ఆతడు నర్మాల మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన ట్రాక్టర్ లో ఇసుక నింపుకొని కొలమద్ది గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా మా సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా ఇసుక ట్రాక్టర్ ని సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తుని రిమాండ్ కు తరలించామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# పల్లవికి జాతీయ అవార్డు..మంత్రి పొంగులేటి అభినందన

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన పల్లవి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని... ఇది యువతకు ప్రేరణ కలిగించే ఘనత అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తాళ్లూరి పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా శనివారం జాతీయ అవార్డును స్వీకరించింది. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. పల్లవితో పాటు ఆమె తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజితలను కూడా అభినందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టాలి

**-బీజేపీ మండల అధ్యక్షులు కోడే రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయం జెండా ఎగురవేయాలని గెలుపు దిశగా కార్యకర్తలు పనిచేయాలని మండల అధ్యక్షులు కోడె రమేష్ అన్నారు మండలంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ప్రభారీలు భూత్ అధ్యక్షులు,పై స్థాయి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నికల నియమావళి అభ్యర్థుల



యొక్క జాబితా రిజర్వేషన్ల పరిశీలన ఎన్నికలకు సంసిద్ధం చేసే దిశగా చర్చించారు ఈసారి భారతీయ జనతా పార్టీ అన్ని సీట్లలో పోటీ చేసి గెలుపు దిశగా ముందుకు వెళుతుందని,కేంద్ర నిధుల ద్వారా గ్రామాల్లో జరిగిన అభివృద్దే బిజెపి



గెలుపుకు నాంది పలుకుతాయని తెలిపారు స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త సైనికుడిల పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులుగా మచ్చ జంగయ్య నియామకం

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 04():-



తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం,కాగజ్‌ఘాట్ గ్రామానికి చెందిన మచ్చ జంగయ్య శనివారం నియామకమయ్యారు.ఈ సందర్భంగా మచ్చ జంగయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్,రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మచ్చ జంగయ్య కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# భాజపాలో పలువురి చేరిక

**-ప్రధాని మోడీ పాలన వెలకట్టలేనిది**

**-డాక్టర్ కాళీ ప్రసాద్**

**-డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి**

ఆత్మకూర్ అక్టోబర్ 04, (తెలంగాణ పత్రిక):

దేశ ప్రధాని మోడీ పాలన అద్భుతాన్ని చూసి పలువురు నాయకులు భాజపా లో చేరుతున్నారని భాజపా నాయకులు డాక్టర్ కాళి ప్రసాద్, డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి లు అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కొంగర సుమన్ కోడెపాక రమేష్ ఎల్లగొండ అనిల్ తుడుం రమేష్ తిక్క రాజు నరేంద్రమోదీ పరిపాలన పట్ల మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బిజెపిలోకి చేరడం జరిగింది . వారికి భారతీయ



జనతా పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి బిజెపి పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి సిరంగి సంతోష్ కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు ఇర్సడ్ల సదానందం ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ఆర్.టి.ఐయాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్ ముద్దెర గోపాల్ కోడెపాక రాజు కొమ్ముల ప్రవీణ్ నకినబోయిన రమేష్ బత్తిని వీరస్వామి మండల ఉపాధ్యక్షులు పూజారి రవి బీజేవైఎం అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి బూత్ అధ్యక్షులు వేముల సురేష్ యదా కుమార్ బత్తిని రాజశేఖర్ అల్లీ మహేందర్ రాచర్ల నరేష్ గోనె రాజ్ కుమార్ నాకతీ యుగేందర్ నామాని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జనం



చిన్నకోడూరు, అక్టోబర్ 04,( తెలంగాణ పత్రిక):

సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో ఎస్సీ కాలనీలో గల అంబేద్కర్ ( దుర్గామాత) యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే దుర్గామాతను ఎర్ర నవీన్ కుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు నారాయణరావుపేట రాజు, మల్లమారి రంగరాజు, ఎర్ర నవీన్, ఎర్ర మహేష్, సంపత్, ప్రసాద్, ఆంజనేయులు, మధు, లింగం, జీవన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది

కామారెడ్డి, అక్టోబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలంలో గల చింతమన్ పల్లి గ్రామ శివారులో అమ్మా చాయ్ టీ, కాఫీ,హోటల్ ప్రాంగణంలో సమాచారకు చట్టం 2005 20వ వార్షిక జాతీయ వారోత్సవాలను సహ చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 05-2025 నుండి అక్టోబర్ 12-2025 వరకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో కూడా సమాచార హక్కు చట్టం 2005 జాతీయ వారోత్సవాలను నిర్వహించ



బోతున్నామని తెలియజేశారు. ఈ జాతీయ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణ రావు కూడా ఒక ప్రత్యేక లేఖ ను అన్ని జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగింది . ఈ లేక అనుసారంగా ప్రతి జిల్లాలో అక్టోబర్ 5 నుండి 12 అక్టోబర్ వరకు సమాచార హక్కు చట్ట వార్షిక వారోత్సవాలు నిర్వహించాలని తెలియజేసినారు. ఇందులో భాగంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు ఆయా జిల్లా, మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి, ఇక శ్రీనివాసరావు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి ముహమ్మద్ జావిద్ ప్రతినిధులు శ్రీనివాస్ రాజు, లింగమయ్య, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## వెంకటరావుపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మల్లాపూర్ అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలం వెంకటరావుపేట గ్రామంలో ఆడపడుచులు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు ఆటపాటలతో నృత్యాలతో తెలంగాణ సంస్కృతికి పట్టుకొమ్మగా నిలిచిన బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పూజించుకుంటూ చెరువులో నిమజ్జనం చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడుపల్లి ఏఈఓ ప్రవీణ్ కుమార్‌కు పదోన్నతి,సన్మానం



**అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక)**

మొగుడంపల్లి మండలంలోని గుడుపల్లి క్లస్టర్‌లో ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న అమృతం ప్రవీణ్ కుమార్ నారాయణపేట జిల్లాకు మండల వ్యవసాయ అధికారిగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా శనివారం గుడుపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఏడీఏ బిక్షపతి (రిటైర్డ్),ఏడీఏ కరుణాకర్, ఎంపీడీవో మహేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.వివిధ శాఖల అధికారులు,మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతిపట్ల సిలివేర్ అనిల్ తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్, అక్టోబర్ 04, (తెలంగాణ పత్రిక):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్, కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్. పార్టీలో ఒక నిబద్ధత గల కార్యకర్త నుండి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగిన వ్యక్తి ఆయనని అన్నారు. దామోదర్ రెడ్డిగా పేరు ఉన్న వారిని దామన్నగా పిలుచుకునే వాళ్లమని గుర్తు చేసుకున్నారు. దామోదర్ రెడ్డి మృతి పట్ల ప్రగడ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన సేవలు ప్రజలకు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, ఒక గొప్ప నిజాయితీగల నాయకుడిగా, ప్రజాసేవలో ఆయన చూపిన తపన ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు దుఃఖ సమయంలో తన ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ం

## అమ్మవారి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక :**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కత్తిపోట్లు కాదు, గ్లాస్ ముక్క పోట్లు

**-కామారెడ్డి ఏ ఎస్పి చైతన్య రెడ్డి**

**కామారెడ్డి, అక్టోబర్ 04,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో విజయదశమి రోజు కత్తిపోట్లు జరిగాయని సోషల్ మీడియాలో ప్రచారం జరిగిందని అది కత్తిపోట్లు కాదని గ్లాస్ పోట్లు అని అవి పాత కక్షల కారణంగానే దాడులు జరిగాయని కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. శనివారం కామారెడ్డి పట్టణంలో డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజయదశమి రోజు అర్ధరాత్రి కలకలం రేపిన దాడుల ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారనీ, ఘటనకు కారకులైన ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. విజయదశమి రోజు అర్ధరాత్రి తమకు '100'కు కాల్ వచ్చిందని, వెంటనే తమ సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లగా.. అక్కడ రెండు గ్రూప్లు కొట్టుకుంటున్నాయని తెలిపారు. వెంటనే ఆ గ్రూపులను అక్కడనుండి చెదరగొట్టడం జరిగిందని, ఈ ఘటనలో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా గాజుముక్కతో దాడి జరిగినట్లు తేలిందన్నారు. కేతన్, ప్రఫుల్ అనే ఇద్దరు యువకులపై సిద్దార్థ్ అనే వ్యక్తి పాత కక్షల నేపథ్యంలో గాజు ముక్కతో దాడి చేశాడన్నారు. ఈ దాడిలో నలుగురికి గాయాలయ్యాయని, సిద్దార్థ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా వదిలిపెట్టేది లేదని ముఖ్యంగా యువతకు ఏఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ నరహరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నేడు అంతర్జాతీయ ఉపాధ్యా య దినోత్సవం

**-లెక్చరర్ ఉమాశేషారావు**

**కామారెడ్డి ,అక్టోబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం మనం గురువు యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విద్య అనేది దీపం వెలిగించే గురువులు పట్ల మనం గౌరవం కృతజ్ఞత చూపాలి. సమాజం అభివృ ద్ధిలో ఉపాధ్యాయులు ఉన్నత స్తంభాలు వారిని గౌరవించడం మన బాధ్యత ప్రతిసంవత్సరం అక్టోబర్ 5వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఉపా ధ్యాయ దినోత్సవ జరుపుకుంటారు. ఈ దినోత్సవం ద్వారా విద్యారంగంలో గురువుల కృషికి గౌరవం తెలుపడం వారి పాత్రను గుర్తించడం మరియు విద్యా వ్యవస్థలో ఉన్న సవాళ్లపై చర్చించడం చర్చించడం దీని ఉద్దేశం. యునెస్కో మరియు ఐ ఎల్ ఓ కలిసి 1966 అక్టోబర్ ఐదు సిపార్సు పత్రం ఆమోదించారు ఈపత్రం ఉపాధ్యాయుల హక్కులు బాధ్యతలు శిక్షణ నియామకా లు మరియు పని పరిస్థితుల గురించి సూచనలు చేసింది. దీన్ని గుర్తు చేసుకోవడానికి 1994 నుండి అక్టోబర్ ఐదు న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. గురుదేవోభవ అనే భారతీయ సూత్రం తల్లిదండ్రుల తర్వాత గురువుకు ఉన్నత స్థానాన్ని ఇచ్చింది ఒక మంచి గురువు ఒక తరం జీవితాన్ని మార్చగలడు. ఈదినోత్సవంయొక్కలక్ష్యాలను గమనిస్తే ఉపాధ్యాయుల కృషినిగుర్తించడంవిద్యానాణ్యతను మెరుగుపరచడానికి ప్రభుత్వాలు విద్యాసంస్థలు కలిసి కృషి చేయాలని ప్రేరేపించడం, ఉపాధ్యాయుల శిక్షణ వేతనాలు హక్కుల పరిరక్షణపై దృష్టి సారించడం, సమాజంలో గురువు వృత్తికి గౌరవాన్ని పెంచడం మహాత్మా గాంధీ డాక్టర్ రాధాకృష్ణ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీ యులు విద్యా విలువలు మరియు మానవతా బోధన ద్వారా గురువులను ఆత్మను ప్రతిబింబించారు. మీరు జీవి తం మనకు విద్య అంటే ఉద్యో గంకాదుసేవఅనేగుర్తుచేస్తుంది.

# గొట్టుముక్కలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**కామారెడ్డి ,అక్టోబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వాటిలో 194 డిఆర్డిఏ ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వానాకాలం పంట చేతికి వచ్చినందున వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని దాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిని కవర్స్, వేయింగ్ మిషన్స్, తేమ కొలిచే మిషన్స్, గన్ని బ్యాగులు సమకూర్చామని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని రైతులు నుండి కొనుగోలు చేసి త్వరగా పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం

**- స్థానిక సంస్థల ఎన్నికల కోసం నాయకుల ముఖ్య సమావేశం**

**- కార్యకర్తలకు దిశానిర్దేశం**

**బోయినిపల్లి,అక్టోబర్04, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశు రామ్, నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి సన్నహాక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు దిశగా అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీలు, జడ్పిటీసీ,ని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగినది.బోయినిపల్లి మండల ప్రజలు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీగా, జడ్పిటిసీగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో, మనం మరింత కష్టపడుతూ ప్రజల మన్ననలు పొంది అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసీ, స్థానాన్ని కైవసం చేసుకొని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,కి కానుక ఇవ్వాలని దిశ నిర్దేశం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,జడ్పీటీసీ, కన్వీనర్ బొంగుని అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి కొండం శ్రీనివాస్ రెడ్డి, మారం ఉపేందర్, మెరుపుల గంగాధర్, నవీన్, స్వామి కుమార్ ,కందారపు వెంకటేష్ ,సుంకపాక ప్రభు ,చెంచు నాగరాజు ,పాలోజి రాజేంద్రప్రసాద్ సారంపల్లి రాజు ఇల్లందుల బాలయ్య ఇల్లందుల పరిషయ్య రాచర్ల రాజేశం, గొట్ల అయిలయ్య, రాజు ,బ్రహ్మ ప్రసాద్ ,సూదుల సాయికుమార్ ,రజనీకాంత్, బుర్ర ప్రదీప్ , విజయేందర్ రెడ్డి ,గడ్డమీద నరేశ్,మిర్యాల శరథ్ చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**- బీసీ సంఘం జిల్లా సీనియర్ నాయకులు రజక సంఘం వైస్ ప్రెసిడెంట్**

**- బసవరాజ్ కన్నయ్య**

**హుస్నాబాద్ అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మాకు తెలంగాణ గవర్నమెంట్ వచ్చిన తరువాత టిఆర్ఎస్ పార్టీ మాకు మాట ఇచ్చి మడవదిప్పింది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వచ్చి మాట మార్చే పరిస్థితిలో కనబడుతున్నది మేము మా కులస్తులం అణచివేతకు గురి కాపాడుతున్నాం రాజకీయంగా కానీ వృత్తిపరంగా కానీ అణచివేయబడుతున్నాం బాగుండే వృతి ధర్మం ప్రకారంగా ఉండే ప్రక్రియలోపల ఉన్న వ్యవస్థని కూడా వేరే కులస్తులు కూడా ఆక్రమించుకొని మా కుల వ్యవస్థను దెబ్బతీస్తున్నారు మాలోపుల చదువుకున్న గొప్ప వ్యక్తులు కూడా రిజర్వేషన్ పరంగా చూసుకుంటే పోటీ ప్రపంచం లో ఇబ్బంది పడే పరిస్థితి జరుగుతున్నాయి మాకు కుండే కుల హక్కులను మా జీవనోపాధిని చదువుకున్న వ్యక్తులను సర్వనాశనం చేస్తున్న రిజర్వేషన్స్ కాబట్టి మా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి,, చేర్చడం వల్ల మాకు కూడా పురోగతి చదువు లోపల ఉద్యోగాలు రిజర్వేషన్ పరంగా ఉండే విధంగా ఉంటుందని మాకు మా భవిష్యత్తులో మారుతాయి అని చెప్పేసి మా భావితరాల భవిష్యత్తులో కూడా మారే దిశగా ఉండడం కోసం మమ్మల్ని ఎస్సీ జాబ్ తో చేర్చాలి చేర్చ లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రజకులు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ ని నామరూపాలు లేకుండా చేయడం మాత్రం తథ్యం దాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి లేక సమర్పించే విధంగా స్టేట్ గవర్నమెంట్ తీసుకోవాలి లేనియెడల కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరగబోతాయి,, ఈ విషయానికి వచ్చి హుస్నాబాద్ రజక సంఘం అధ్యక్షుడు పున్న రవీందర్ వైస్ ప్రెసిడెంట్ బసవరాజు కన్నయ్య కార్యదర్శి రమేష్ పున్న, కోశాధికారి ఉన్న రమేష్, కార్యవర్గ సభ్యులు సభ్యులు మరియు హుస్నాబాద్ రజక సంఘ సభ్యులు డిమాండ్ చేయడం జరుగుతుంది డిమాండ్ ఈ డిమాండ్ ని ఖచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా ఉధృతి చేసే దిశలో ముందుకు పోతాం

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

లక్ష్మణచందా మండల్ రిపోర్టర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 4





పూలను పూజించి,పకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ,తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ వేడుకలను నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ తో ఆ మండలంలోని పలు గ్రామాల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. శనివారం ఉదయం నుంచే ఆడబిడ్డల సందడి మొదలైంది.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం చెరువు కట్ట వద్దకు చేర్చి ఆడిపాడగా,ఊరారా జాతర సాగింది.ఊర చెరువుల వద్ద విద్యుత్ బల్బులను ఏర్పాటుచేసి,పలు గ్రామాల్లో డీజే ఆట పాటలతో బతుకమ్మ పండగ సంతోషంగా ఆడి పాడారు బతుకమ్మ నిమజ్జనానికి మహిళలు పెద్ద ఎత్తున తీసుకెళ్లారు ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వీడీసీ పెద్దలు మహిళలు గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గజ్వేల్ లో ఆర్ ఎస్ ఎస్ పథసంచాలన్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 04, తెలంగాణ పత్రిక:






సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ ఎస్ ఎస్ గజ్వేల్ ఆధ్వర్యంలో స్వయం సేవకులు నగర వీధులలో కవాతు నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక ఐఓసి కార్యాలయం వెనుక గల మైదానంలో సమారోహ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్థోపెడిక్ డాక్టర్ మంద సాయినాథ్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ ఉప్పలంచ మల్లికార్జున్ పాల్గొని మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వయంసేవకులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల లోనికి ఆర్ ఎస్ ఎస్ వెళ్ళాలని ప్రతి ఒక్కరూ ఆర్ ఎస్ ఎస్ గురించి తెలుసుకోవాలని, చిన్న వయస్సు నుండే చిన్నారులకి దేశ భక్తి పెంచే విధంగా తల్లి తండ్రులు కృషి చేయాలన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని ప్రతి ఒక్కరు దేశభక్తిని, దైవ భక్తుని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. సమాజం పట్ల అవగాహన పెంచుకొని సమరసతను పెంచి పోషించాలని కోరారు. అందరూ విధిగా కుటుంబ విలువలు పాటించాలని, పౌరనియమాలు పాటిస్తూ పర్యావరణ పరిరక్షణకు పునరంకితం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమస్త విధిగా ప్రాంతా అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు, స్వయం సేవకులు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్...**

**-కోదాడ నియోజకవర్గంలో బి ఆర్ యస్ పార్టీలో భారీగా చేరికలు...**

మోతె అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక





శనివారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండలంలోని కాంగెస్, బీజేపీ పార్టీల నాయకులను బి ఆర్ యస్ లోకి కండువ కప్పి ఆహ్వానించి స్థానిక సంస్థల ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణుల మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లను బి ఆర్ యస్ కైవసం చేసుకోవాలని మండలం లోని యం పి టి సి స్థానాలను తప్పకుండా గెలవాలని జడ్ పి టి సి సైతం మనమే గెలిచి చూపించాలని అందు కోసం ప్రతి కార్యకర్త విరామమెరుగని సైనికుడి లాగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ యస్ అధ్యక్షులు శీలం సైదులు , మాజీ సర్పంచ్ లు మాజీ యం పి టి సి లు మండలం లోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ గోడ దూకి దొంగ పరారీ







**-ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో తాళం పగలగొట్టి ఎలక్ట్రానిక్ వస్తువులు చోరీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 4

( తెలంగాణ పత్రిక)

ఉప్పల్ ప్రెస్ క్లబ్ తాళం పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ప్రెస్ క్లబ్ లో ఉన్న కంప్యూటర్ పరికరాలతో పాటు సిసి కెమెరాలు, డివిఆర్, మైక్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎత్తుకెళ్లారు. టివి, ఆంప్లీఫైర్ తీసుకుని రోడ్డుపై వెళ్తుండగా శుక్రవారం రాత్రి 10 గంటలకు గమనించి



పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చిన జర్నలిస్ట్ దాస రాజు పోలీసు స్టేషన్ గోడ దూకి పరారైన నిందితుడు ఎస్ఐ తనకు తెలుసు అని జర్నలిస్ట్ కు మస్కా కొట్టి పోలీస్ స్టేషన్ నుంచి పరార్ సిసి కెమెరాలో నిందితుడి వీడియో రికార్డు సంఘటన స్థలాన్ని పరిశీలించిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు కేసు విచారణ చేస్తున్న ఉప్పల్ పోలీసులు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచి పెర్మనెంట్ చేయాలి

అక్టోబర్ 04, తెలంగాణ పత్రిక:

ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సు పిలుపుమేరకు అక్టోబర్ 6 తేదీన జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయాలని పిలుపుని జయప్రదం చేయాలని శనివారం తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు కార్మికులకు పిలుపునిచ్చారు. పడిగల్ గ్రామంలోని సాకలి అయిలమ్మ విగ్రహం వద్ద పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలను పెంచి పర్మినెంట్ చేయాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తారీఖున సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన, నరేంద్ర మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుని ఆదేశముగా భావించి దేశంలో అమలుకు పూనుకోవాలి. అని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక భావనతో, ఉండటం వల్లనే కార్మికుల శ్రేయస్సు విస్మరిస్తోందని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయకపోగా, ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం వేస్తూ, మరో దిక్కు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మరణ శాసనం విధిస్తోందని ఆయన తెలిపారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోట్లను అమలు చేయమని తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 6 న జరిగే కార్యక్రమాన్ని జిపి , మున్సిపల్ వర్కర్స్ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా దాసు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) వేల్పూర్ మండల కమిటీ అధ్యక్షులు నరాటి లక్ష్మణ్, బండి పోశన్న, లింగన్న, అర్గుల పోషన్న ,పి బాబన్న, అర్గుల రాజు, గంగ ముత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వ్యక్తిని

**-తుమ్మల యుగంధర్ పరామర్శ**



అక్టోబర్ 4 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము నాయక్ కుమారుడికి యాక్సిడెంట్ జరిగి కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న మన అందరి అభిమాన నాయకుడు యువకిశోరం తుమ్మల యుగంధర్ పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్, బండి నాగేశ్వరరావు, బోయినపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించండి

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



అక్టోబర్ 04, తెలంగాణ పత్రిక:

విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే భరోసా ఇచ్చారు. సిరిసిల్లలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ, గత నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 04 కేసులు నమోదు చేశామని 03 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను,విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతాయిలు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు మంత్రి పొన్నం పరామర్శ

అక్టోబర్ 04, తెలంగాణ పత్రిక:

రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ కు గుండెపోటు రావడంతో అతన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆసుపత్రిలో పరామర్శించారు. నాగుల సత్యనారాయణ గుండెపోటుకు గురికాగా హైదరాబాదులోని కేర్ హాస్పిటల్ లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆసుపత్రికి తరలి వెళ్లి నాగుల సత్యనారాయణ ఆరోగ్యం విషయంపై వైద్యులతో చర్చించాడు. తదుపరి ఐసీయూలోకి వెళ్లి నాగుల సత్యనారాయణ ను పరామర్శించాడు. నాగుల సత్యనారాయణ గౌడ్ త్వరగా కోలుకోవాలని మళ్లీ యధావిధిగా రాజకీయ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. నాగుల సత్యనారాయణ గౌడ్ కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ధైర్యం చెప్పారు.

